# ప్రగతిశీల శక్తులకు బాసటగా నిలుద్దాం



## DSO పూర్వ విప్లవ విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో ఐక్యతకు పిలుపు

ముషీరాబాద్,
జూలై 25 (వుదయం)

సమాజంలో ప్రగతిశీల, ప్రజాస్వామ్య శక్తులకు అండగా నిలుస్తూ ప్రజా ఉద్యమాలకు తోడ్పాటు అందించాలని ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ (DSO) పూర్వ విప్లవ విద్యార్థుల ఆత్మీయ సమావేశం పిలుపునిచ్చింది. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం - దొడ్డి కొమరయ్య హాల్‌లో ఈ సమావేశం ఘనంగా జరిగింది. సమావేశానికి DSO మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు అధ్యక్షత వహించగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు మాజీ DSO నాయకులు, పూర్వ విద్యార్థులు, ఉద్యమకారులు హాజరై విద్యార్థి ఉద్యమ చరిత్రను, నాటి పోరాటాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమానికి DSO వ్యవస్థాపక సభ్యుడు కామ్రేడ్ గుండా సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 1972లో హైదరాబాద్ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో అధిక ధరలకు వ్యతిరేకంగా జరిగిన విద్యార్థి ఉద్యమంలో వేలాది మంది విద్యార్థులు పాల్గొని ప్రజా సమస్యలపై పోరాట పటిమను చాటారని గుర్తు చేశారు. ఆ ఉద్యమాల స్ఫూర్తితోనే 1973 అక్టోబర్‌లో శాస్త్రీయ, స్వతంత్ర, ప్రజాతంత్ర విద్యా విధానం కోసం, విద్యను వ్యాపార వస్తువుగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ (DSO) ఆవిర్భవించిందని వివరించారు.గత ఐదు దశాబ్దాలుగా విద్యారంగ సమస్యల పరిష్కారం, విద్యార్థుల హక్కుల సాధన, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం DSO అలుపెరగని పోరాటాలు సాగించిందని ఆయన పేర్కొన్నారు. వేలాది మంది విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో DSO కీలక పాత్ర పోషించిందన్నారు.1982లో అనివార్య పరిస్థితుల కారణంగా DSO రెండు భాగాలుగా విడిపోయినప్పటికీ, నాటి ఉద్యమ స్ఫూర్తి మాత్రం ఎప్పటికీ చెదరలేదని వక్తలు పేర్కొన్నారు. రెండు వర్గాలకు చెందిన మాజీ నాయకులు ఒకే వేదికపై సమావేశమై, విద్యార్థి ఉద్యమాల చరిత్రను, పోరాట అనుభవాలను, ఉద్యమ స్మృతులను పంచుకోవడం విశేషంగా నిలిచింది.దేశంలో నెలకొన్న సామాజిక, రాజకీయ, విద్యా రంగ సవాళ్ల నేపథ్యంలో ప్రగతిశీల శక్తులు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్య పరిరక్షణకు, విద్యార్థియువజన ఉద్యమాలకు, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందించాలని సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు.సమావేశంలో పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు అనంతుల మధు, జెరిపోతుల ఉపేందర్, కర్రే సత్యనారాయణ, గునుగుంట్ల శ్రీనివాస్ రావు, శీలం స్వామి, టి.వి. నరసింహారావు, సత్యనారాయణతో పాటు ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యురాలు గంగ భవాని, సదానందం, సామ శ్రీనివాస్, యడ్ల భాస్కర్, సునీల్, చంద్ పాషా, రాములు, అజయ్, శశాంకర్, సుదీప్, గోలి కృష్ణ, శ్రీను, సంపత్ కుమార్, రమేష్, సుధాకర్, యాదిరెడ్డి, శ్యాం, గోపి, రహమత్ పాషా, సంతోష్ రెడ్డి, విప్లవ్ తదితర మాజీ DSO నాయకులు, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.లైట్ "విద్యార్థి ఉద్యమాల చరిత్రను సజీవంగా ఉంచుతూ... ప్రగతిశీల శక్తుల ఐక్యతతో ప్రజా ఉద్యమాలకు అండగా నిలుద్దాం" అని సమావేశం ఏకగ్రీవంగా పిలుపునిచ్చింది.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా – దేశ యువ చైతన్యం సాధించిన ఘన విజయం: శ్రీజ్యోతి భీమ్ భరత్

**.మహిళలు, యువత పోరాటాలకు ఇది కొత్త స్ఫూర్తి – కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై కాంగ్రెస్ నేత శ్రీజ్యోతి భీమ్ భరత్ విమర్శలు**

శంకర్‌పల్లి
జూలై 25(వుదయం)



నీట్ పరీక్షల లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం దేశ యువత సాధించిన గొప్ప ప్రజాస్వామ్య విజయమని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా విద్యార్థులు, మహిళలు, యువజన సంఘాలు సాగించిన ఉద్యమాలకు ఈ పరిణామం మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని ఆమె అన్నారు.ప్రజల ఆవేదన, విద్యార్థుల భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితి, పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న వివాదాలు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీశాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతు ఎప్పటికైనా గెలుస్తుందనే విషయాన్ని ఈ పరిణామం మరోసారి నిరూపించిందని ఆమె వ్యాఖ్యానించారు.యువత భవిష్యత్తుతో రాజీ పడే విధానాలను ప్రజలు అంగీకరించరని, బాధ్యతాయుతమైన పాలన కోసం దేశ ప్రజలు మరింత చైతన్యంతో ముందుకు వస్తున్నారని ఆమె అభిప్రాయపడ్డారు.ఇప్పటికే అవినీతి ఆరోపణలు, పరిపాలనా వైఫల్యాలతో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజల విశ్వాసం క్రమంగా దూరమవుతోందని శ్రీజ్యోతి భీమ్ భరత్ ఆరోపించారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత కలిగిన ప్రభుత్వం విద్యార్థుల నమ్మకాన్ని దెబ్బతీసే పరిస్థితులు సృష్టించిందని ఆమె విమర్శించారు.యువత ఆశయాలు, లక్ష్యాలను కాపాడే విధంగా విద్యా వ్యవస్థలో సమూల సంస్కరణలు తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు.విద్యార్థుల కష్టార్జిత శ్రమకు న్యాయం జరగాలంటే పారదర్శకత, జవాబుదారీతనం, నిష్పాక్షిక విచారణ తప్పనిసరి అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, వారి ఆకాంక్షలను గౌరవించే పాలన మాత్రమే ప్రజల మన్ననలు పొందుతుందని ఆమె స్పష్టం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో దేశ యువత పోరాటం ముగిసిపోదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలు కొనసాగుతాయని శ్రీజ్యోతి భీమ్ భరత్ తెలిపారు.విద్యార్థులు, మహిళలు, యువజన సంఘాలు దేశవ్యాప్తంగా చూపిన ఐక్యత ప్రజాస్వామ్యానికి బలమని ఆమె కొనియాడారు.ఈ ఉద్యమంలో యువతకు అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల పోరాట స్ఫూర్తి తమకు ఆదర్శమని ఆమె పేర్కొన్నారు. జాతి, కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా దేశ యువత ఒక్కటై ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, యువత ఆకాంక్షలు నెరవేరే వరకు తమ ఉద్యమం ఆగదని శ్రీజ్యోతి భీమ్ భరత్ స్పష్టం చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా నేడు లక్ష్మారెడ్డి గూడెం గేట్ వద్ద బీఆర్ఎస్ ధర్నా

**- రెండున్నరేళ్లుగా రహదారుల అభివృద్ధి శూన్యం.. ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం: గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి**

శంకర్‌పల్లి
జూలై 25(వుదయం)



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నా శంకర్‌పల్లి మండలంతో పాటు రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలను అనుసంధానించే ప్రధాన రహదారుల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని శంకర్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నేడు ఉదయం 9:30 గంటలకు లక్ష్మారెడ్డి గూడెం గేట్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజల భద్రత, అభివృద్ధి అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపిస్తూ, స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలను కలిపే ప్రధాన రహదారుల పరిస్థితి రోజురోజుకూ మరింత దారుణంగా మారుతోందన్నారు. ముఖ్యంగా శంకర్‌పల్లి రోడ్ నుంచి మైతాప్ ఖాన్ గూడా క్రాస్ రోడ్ వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే నవాబ్‌పేట-వికారాబాద్ రహదారి, ఎంకతల-మోమిన్‌పేట-మర్పల్లి రహదారులు పూర్తిగా గుంతలమయంగా మారి ప్రజలకు నరకయాతన కలిగిస్తున్నాయని అన్నారు.ఈ మార్గాల్లో ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, రహదారుల దుస్థితి కారణంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రహదారుల అధ్వాన్న పరిస్థితుల వల్ల వాహనాలు తరచూ చెడిపోవడంతో ప్రజలు ఆర్థికంగా కూడా నష్టపోతున్నారని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.రెండు జిల్లాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. వెంటనే రహదారుల నిర్మాణం, మరమ్మతులకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రజల తరపున బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.నేటి ధర్నా కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మోకిల పోలీసు స్టేషను ఆకస్మిక తనిఖీ చేసిన మొయినాబాద్ ఉప కమిషనర్ యోగేష్ గౌతమ్



శంకర్ పల్లి
జూలై 25(వుదయం)

మొయినాబాద్ ఉప పోలీసు కమిషనర్ యోగేష్ గౌతమ్ శనివారం మోకిల పోలీసు స్టేషనును ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టేషనులోని నమోదు పుస్తకాలు, కేసుల నమోదు, పెండింగులో ఉన్న కేసుల వివరాలు, సిబ్బంది హాజరు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి దస్త్రాలను పరిశీలించారు.అదేవిధంగా స్టేషనులో ఏర్పాటు చేసిన క్లోజ్డ్ సర్క్యూట్ కెమెరాల పనితీరు, స్టేషను ఆవరణ పరిశుభ్రత, ప్రజలకు అందుతున్న సేవలు, ఫిర్యాదుల స్వీకరణ విధానంపై ప్రత్యేక దృష్టి సారించారు.ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, పెండింగులో ఉన్న కేసుల్లో జాప్యం ఉండకూడదని, ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని సిబ్బందికి సూచనలు చేశారు.ఈ తనిఖీలో వృత్త పరిశీలకులు శ్రీనివాస్ రెడ్డి, ఉప పరిశీలకులు సురేష్ గౌడ్, సాయికృష్ణ, పద్మ తదితరులు ఉప కమిషనరుకు తోడుగా ఉన్నారు.

# తొలి ఏకాదశి సందర్భంగా బల్కంపేట అమ్మవారిని దర్శించుకున్న నీరుడు సర్వేష్ ముదిరాజ్

**.కవితమ్మ సీఎం కావాలని ప్రత్యేక పూజలు.. సామాజిక న్యాయం కవితమ్మతోనే సాధ్యమని సర్వేష్ ముదిరాజ్**

గండిపేట్,
జూలై 25 (వుదయం)



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గం తెలంగాణ రక్షణ సేన పార్టీ సీనియర్ నాయకుడు నీరుడు సర్వేష్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా హైదరాబాద్‌లోని బల్కంపేట అమ్మవారిని శనివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేయగా, భక్తిశ్రద్ధలతో ఆయన కుటుంబ సభ్యులు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన నీరుడు సర్వేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, కవితమ్మ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని అమ్మవారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలిపారు.సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కవితమ్మ నాయకత్వంతోనే మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే సమర్థ నాయకత్వం కవితమ్మదేనని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.తొలి ఏకాదశి సందర్భంగా బల్కంపేట అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది.ఈ సందర్భంగా నీరుడు సర్వేష్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం పలువురు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దర్శనం చేసుకుని కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో శాంతి, అభివృద్ధి నెలకొనాలని, కవితమ్మ నాయకత్వంలో తెలంగాణ మరింత ప్రగతి సాధించాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు సర్వేష్ ముదిరాజ్ తెలిపారు.

# అంగరంగ వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు



బాచుపల్లి,
జులై 25,(వుదయం ప్రతినిధి ),

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, శ్రీనివాస నగర్ లోని శ్రీశ్రీశ్రీ శ్రీనివాస అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, శ్రీ సాయి నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి వేడుకలు, స్వర్ణ శ్రీ రామ నామ శిలా ప్రతిష్టపన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన తొలి ఏకాదశి ప్రత్యేక పూజా కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖః శాంతులతో, ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో ఆనందంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ప్రగతి నగర్ డివిజన్ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వర రెడ్డి (తాతి రెడ్డి), వరగాని వాసు, కొలన్ జీవన్ రెడ్డి, మురళి కృష్ణ, డీసీసీ ప్రధాన కార్యదర్శి రావూరి మౌళేశ్వర రావు, అది రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కె. ప్రవీణ్, శ్రీ సాయి నగర్ ఆలయ కమిటీ సభ్యులు జి. మల్లికార్జున, మేడ సంజీవ, జి.మురళి, మేడ శ్రీను, సత్యనారాయణ శెట్టి,టి.అనంతరావు, రాజు చారి, శేఖర్, సంతోష్ గౌడ్, అవినాష్, నీలాదర్ రెడ్డి, అరవింద్, వినీత్ రెడ్డి, కార్తీక్, పాపయ్య, సాయి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ఇంకుడు గుంత.. ప్రతి పొలానికి ఫార్మ్ పాండ్ నిర్మించుకోవాలి



**- ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్**

మునగాల,
జూలై 25 (వుదయం):

వర్షపు నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో మునగాల మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలో ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ఇంకుడు గుంత, ప్రతి పొలంలో ఫార్మ్ పాండ్ (పత్తి గుంట) నిర్మించుకోవాలని మునగాల మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్ తెలిపారు.వర్షపు నీరు వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలమట్టాలు పెరిగి భవిష్యత్ తరాలకు నీటి కొరత సమస్యను అధిగమించవచ్చని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న నీటి సంరక్షణ కార్యక్రమాలను ప్రతి రైతు, ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంకుడు గుంత నిర్మాణానికి దరఖాస్తు చేసుకునే వారు ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, జాబ్ కార్డు (ఎంజీఎన్ఆర్ఈజీఎస్), రైతు అంగీకార పత్రం, పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్ ప్రతులను తమ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమర్పించాలని అధికారులు తెలిపారు."ప్రతి ఇంటికి ఇంకుడు గుంత - ప్రతి పొలానికి ఫార్మ్ పాండ్... వర్షపు నీటిని సంరక్షిద్దాం, భూగర్భ జలాలను కాపాడుదాం" అనే నినాదంతో ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలను కోరారు.

# బూత్‌ల వారీగా ఓటరు నమోదు పురోగతిని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు




మునగాల,
జూలై 25 (వుదయం):

మునగాల మండల కేంద్రంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు (ఎన్యూమరేషన్) ఫారాల పురోగతిని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల కోటయ్య బూత్‌ల వారీగా పరిశీలించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు జానకిరెడ్డి, నరేందర్ రెడ్డి, బీఎల్ఏలు, బీఎల్‌వోలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి బూత్‌లో ఇప్పటివరకు ఎంత శాతం ఎన్యూమరేషన్ ఫారాలు బీఎల్‌వోలకు అందజేయబడ్డాయో సమీక్షించారు. అలాగే ఇంకా ఏయే ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలు పెండింగ్‌లో ఉన్నాయో, వాటిని త్వరితగతిన సేకరించి బీఎల్‌వోలకు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో కీలకమని కాసర్ల కోటయ్య పేర్కొన్నారు. ఎవరూ ఈ ప్రక్రియలో మిగిలిపోకుండా పార్టీ నాయకులు, బీఎల్ఏలు సమన్వయంతో పని చేసి గడువులోగా అన్ని ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఏలు, బీఎల్‌వోలు పాల్గొని ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేయడానికి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్‌లో ఆరెంజ్ కలర్ డే వేడుకలు



ఖమ్మం: శ్రీ చైతన్య టెక్నో స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్‌లో ప్రీప్రైమరీ విద్యార్థుల కోసం ఆరెంజ్ కలర్ డేను ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆరెంజ్ రంగు దుస్తులు ధరించి, ఆరెంజ్ రంగుకు సంబంధించిన పండ్లు, కూరగాయలు మరియు ఇతర వస్తువులతో ఆకట్టుకున్నారు. విద్యార్థులకు ఆరెంజ్ రంగు ప్రాముఖ్యతను తెలియజేస్తూ పాటలు, ఆటలు, సరదా విద్యా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా చిన్నారుల్లో రంగులపై అవగాహన పెంపొందించడంతో పాటు, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపాల్ నీరజ, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, ఇన్‌చార్జి గీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవే లక్ష్యంగా ఉచిత కళ్లజోళ్ల పంపిణీ



**- అవార్డు గ్రహీత పోలీసు అధికారులకు ఘన సన్మానం**

**చర్ల, జూలై 25 :(వుదయం ప్రతినిధి)**

సమాజ సేవే లక్ష్యంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కమ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ భద్రాచలం వి. శివ నాయక్ ఆధ్వర్యంలో, భద్రాచలం బార్ అసోసియేషన్ సౌజన్యంతో శనివారం చర్ల రైతు వేదికలో ఉచిత కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవార్డు పతకాలు అందుకున్న చర్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజు వర్మ, సబ్ ఇన్‌స్పెక్టర్ నర్సిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాంబాబులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వి. శివ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చదువే ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. ప్రతి శనివారం గ్రామీణ ప్రాంతాల రైతులు, విద్యార్థులు, ప్రజలకు ఉచిత న్యాయ సలహాలు అందించేందుకు తాము అందుబాటులో ఉంటామని వెల్లడించారు.చర్ల సీఐ రాజు వర్మ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు, మాదకద్రవ్యాలకు బానిస కాకుండా లక్ష్యసాధన కోసం విద్యపై దృష్టి పెట్టాలని సూచించారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదని, పట్టుదలతో చదివితే ఏ కష్టాన్నైనా అధిగమించి ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని అన్నారు. గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.న్యాయవాది సతీష్ మాట్లాడుతూ సేవాభావంతో పనిచేసే అధికారులు చాలా అరుదుగా ఉంటారని, సమాజ సేవలోనే నిజమైన ఆత్మసంతృప్తి ఉందన్నారు. అలాంటి అధికారులతో కలిసి పనిచేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత తప్పకుండా బిల్లు తీసుకోవాలని దానివల్ల నష్టం పోయిన రైతులు వినియోగ దారుల ఫోరంలో కేసు వేసుకోవడానికి వీలు ఉంటుందని తెలిపారు నకిలీ విత్తనాల బారిన పడవద్దని తెలిపారు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ బార్ అసోసియేషన్ తరపున భవిష్యత్తులో కూడా గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చర్ల సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, లింగాపురం సర్పంచ్ గుగులోతు మంగా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు రామకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి. శ్రీనివాస రావు, సీనియర్ న్యాయవాదులురావి. రాం మోహన్, పేరాల. వెంకటేశ్వర్లు, అవులూరి. సత్యనారాయణ, సాదనపల్లి. సతీష్, రాజేంద్ర వర్దన్, శివ కృష్ణ మహిళా న్యాయవాది ధాట్ల సంధ్య, వాసం. శారద, సంధ్యారాణితదితరులు పాల్గొన్నారు

# ప్రతి పౌరుడు ఒక్క మొక్క నాటాలి.. చెట్ల సంరక్షణ అందరి బాధ్యత

**అనుమతి లేకుండా చెట్లు నరికితే చట్టపరంగా కఠిన చర్యలు – అటవీ శాఖ రేంజ్ అధికారి జస్వంత్**

**గ్రీన్ భద్రాద్రి పర్యావరణ ఉద్యమానికి గ్రామపంచాయతీ పూర్తి సహకారం – సర్పంచ్ పూనెం కృష్ణ**

**భద్రాచలం, జూలై 25 (వుదయం ప్రతినిధి):**

ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించాలనే మహోన్నత లక్ష్యంతో గ్రీన్ భద్రాద్రి సంస్థ చేపడుతున్న వృక్షారోపణ కార్యక్రమానికి శనివారం శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది వర్షాకాలాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ భద్రాచలం పట్టణం, పరిసర గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, దేవాలయాలు, ప్రధాన రహదారులు, కాలనీలు, పార్కులు, ఖాళీ స్థలాలు తదితర ప్రాంతాల్లో వేలాది మొక్కలను నాటేందుకు సిద్ధం చేసిన వివిధ రకాల భారీ నీడనిచ్చే మొక్కలను గ్రీన్ భద్రాద్రి సభ్యులు, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పర్యావరణ ప్రేమికులు కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మొక్కల నాణ్యత, వయస్సు, పెరుగుదలకు అనుకూలమైన పరిస్థితులు, వర్షాకాలంలో నాటేందుకు అనువైన సమయం, ప్రతి ప్రాంతానికి తగిన మొక్కల ఎంపిక, నీటి వసతి, మొక్కలకు రక్షణ కంచెల ఏర్పాటు, నిర్వహణ బాధ్యతలు, భవిష్యత్ సంరక్షణ చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. మొక్కలను నాటడమే కాకుండా అవి పెద్ద చెట్లుగా ఎదిగే వరకు నిరంతర పర్యవేక్షణ అవసరమని అధికారులు సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పూనెం కృష్ణ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రీన్ భద్రాద్రి సంస్థ చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి గ్రామపంచాయతీతో పాటు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో, పట్టణంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, రహదారుల పక్కన, విద్యాసంస్థల ప్రాంగణాల్లో విస్తృత స్థాయిలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.ప్రతి కుటుంబం కనీసం ఒక్క మొక్కను నాటడం మాత్రమే కాకుండా దానిని బతికే వరకు సంరక్షించే బాధ్యతను స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు. మొక్కలు మనకు ప్రాణవాయువును అందించడమే కాకుండా వర్షపాతం పెరగడానికి, భూగర్భ జలాల పెరుగుదలకు, ఉష్ణోగ్రతలు తగ్గడానికి, జీవవైవిధ్య పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. నేటి చిన్న ప్రయత్నమే రేపటి తరాలకు గొప్ప వరంగా నిలుస్తుందని అన్నారు.అటవీ శాఖ రేంజ్ అధికారి జస్వంత్ మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. అటవీ సంపదను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. సంబంధిత శాఖ అనుమతి లేకుండా ఎవరైనా చెట్లను నరికితే అటవీ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు కూడా విధిస్తామని హెచ్చరించారు. అవసరమైతే చట్టపరమైన చర్యల ద్వారా బాధ్యులను శిక్షిస్తామని స్పష్టం చేశారు.అక్రమంగా చెట్లను నరికివేస్తున్నట్లు ఎక్కడైనా గుర్తించినట్లయితే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. పర్యావరణాన్ని కాపాడడం అంటే కేవలం మొక్కలు నాటడం మాత్రమే కాకుండా ఇప్పటికే ఉన్న చెట్లను కూడా సంరక్షించడమేనని వివరించారు.గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఆర్. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, భద్రాచలాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ పచ్చని పట్టణంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది గత సంవత్సరాల కంటే అధిక సంఖ్యలో మొక్కలను నాటే లక్ష్యంతో కార్యాచరణ రూపొందించామని చెప్పారు. వర్షాకాలం ముగిసేలోపు పట్టణ వ్యాప్తంగా వేలాది మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు.స్థానిక వాతావరణ పరిస్థితులకు అనువైన వేప, రావి, మర్రి, కానుగ, నేరేడు, బాదం, గుల్మోహర్, పెల్టోఫోరం, కదంబం, అశోక, పొంగేమియా తదితర భారీ నీడనిచ్చే మొక్కలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ మొక్కలు భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు చల్లని నీడను అందిస్తాయని వివరించారు.ప్రతి మొక్కకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించి, వాటి సంరక్షణ కోసం వాలంటీర్లను నియమించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. మొక్కలు బతికే శాతాన్ని పెంచేందుకు క్రమం తప్పకుండా నీరు పోయడం, ఎరువులు వేయడం, రక్షణ కంచెలు ఏర్పాటు చేయడం, కలుపు తొలగించడం వంటి చర్యలు చేపడతామని పేర్కొన్నారు.గ్రీన్ భద్రాద్రి కార్యదర్శి రంజిత్ నాయక్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకునే విధంగా పాఠశాలల్లోక...



# 28 వార్డు ఉప్పలమ్మ గుడి అభివృద్ధి కమిటీ ఏర్పాటు



యాదాద్రి భువనగిరి.భువనగిరి పట్టణంలోని 28 వార్డులో మీనా నగర్ కాలనీలో గల ఉప్పలమ్మ గుడి అభివృద్ధికి మరియు బోనాల పండుగ నిర్వహణకై ఈరోజు 28 వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 28 వార్డు పెద్దలు పాల్గొని ఈ సంవత్సరం బోనాల నిర్వహణకు కమిటీ ఎన్నుకున్నారు. వచ్చే నెల ఆగష్టు 2వ తేదీ, ఆదివారం రోజున బోనాలు నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి గారిని కలిసి బోనాల పండుగకు మున్సిపల్ తరపున తగు ఏర్పాట్లు చేయాలని వినతిపత్రం ఇచ్చారు.బోనాల నిర్వహణకు ఏర్పాటుకై 28 వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్ ని గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నుకొన్న కమీటిలో కార్యనిర్వాహక అధ్యక్షుడుగా బండారు బాలరాజు, ఉపాధ్యక్షులుగా దొంత లక్ష్మణ్, తాంగెళ్లపల్లి లక్ష్మణాచారి, పెండెం వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా పాదరాజు సునీల్, కోశాధికారిగా కుసుమ సాయితేజ, కార్యదర్శులుగా 9 మంది కరిపే సురేష్, నానంచర్ల శివ, హిరేకార్ నాగరాజు, రూపేష్ సాహు, హీరేకార్ అమర్, సూదగాని భగత్ చంద్ర, వడిచెర్ల ప్రదీప్, మామిడి పరమేష్, కర్ర సతీష్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కౌన్సిలర్ రత్నపురం బలరాం, బీజేపీ నాయకులు సుర్వి శ్రీనివాస్, రత్నపురం శ్రీశైలం, ఎల్లేటి శివారెడ్డి, వినోద్, సుర్వి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో వ్యవసాయం.. రైతుల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధం

**బొల్లం మల్లయ్య యాదవ్**

**మునగాల, జులై 25 (వుదయం):**

మునగాల మండలంలోని ఆకుపాముల గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిగా మాట్లాడి, సాగునీటి కొరత, విద్యుత్ సమస్యలు, పెరుగుతున్న పెట్టుబడి భారం, అప్పుల సమస్యలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకప్పుడు తెలంగాణలో వ్యవసాయం పండుగలా సాగేదని, ప్రస్తుతం ప్రభుత్వ నిర్లక్ష్యంతో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడిందని విమర్శించారు. రైతులకు నష్టాలు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడం లేదని ఆరోపించారు.ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాభావంతో పంటలు ఎండిపోతుండగా రైతుల పెట్టుబడులు వృథా అవుతున్నాయని అన్నారు. రైతులకు తక్షణమే సాగునీరు అందించడంతో పాటు నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే నాసిరకం విత్తనాలు, నకిలీ మరియు కల్తీ ఎరువులపై కఠిన చర్యలు తీసుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు.పంట నష్టపోయిన ప్రతి రైతుకు తగిన నష్టపరిహారం అందించడంతో పాటు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. "రైతు బతికితేనే దేశం బతుకుతుంది. రైతును ఆదుకోవడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత" అని పేర్కొన్నారు.ఒకప్పుడు పచ్చని పంటలతో కళకళలాడిన పొలాలు నేడు ఎడారిని తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ రైతులకు నీరు ఎందుకు అందించలేకపోయారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని విమర్శించిన ఆయన, అవసరమైతే గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు రైతుల తరఫున ఉద్యమాలు, పోరాటాలు చేపట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.ఈ సమావేశానికి ఆకుపాముల పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి రాంరెడ్డి అధ్యక్షత వహించగా, మునగాల, తాడువాయి పీఏసీఎస్ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, వెంకట్రాంపురం సర్పంచ్ బుసి వెంకటేశ్వర్లు, నేలమర్రి సర్పంచ్ రాంపంగు సుందరయ్య, ముకుందాపురం మాజీ సర్పంచ్ దాసరాజు రాధా, బీఆర్ఎస్ నాయకులు నర్రా సత్యనారాయణ రెడ్డి, ఇంద్రశేఖర్ రెడ్డి, సారెడ్డి నాగిరెడ్డి, దాసరాజు లక్ష్మణ్, రషీద్, బొమ్మ చిన్న వెంకన్న, నూకమల్ల రామకృష్ణ, గడ్డం లింగయ్య, సైదా తదితరులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్యే లక్ష్యం




**- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, జులై 25 : వుదయం ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు తెలంగాణలోనే కాకుండా దేశంలోనే ఉన్నత స్థాయికి ఎదగాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ విద్య*ను చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని *జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఐఏఎస్ అన్నారు.శనివారం *సూర్యాపేట పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల*లో నూతనంగా ఏర్పాటు చేసిన *డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్*ను ఆయన ప్రారంభించారు. డిజిటల్ యుగానికి అనుగుణంగా విద్యఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, "నేను బడిలో ఏడో తరగతికి వచ్చాకే తొలిసారి కంప్యూటర్ చూశాను. కానీ నేటి డిజిటల్ యుగంలో పుస్తకాల చదువుతో పాటు డిజిటల్ విద్య ఎంతో అవసరం" అని పేర్కొన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టీఫైబర్, ఏఆర్/విఆర్ ల్యాబ్స్ ద్వారా ప్రభుత్వ స్కూళ్ల పిల్లలకు గ్లోబల్ స్థాయిలో కోడింగ్ నేర్పిస్తున్నామని చెప్పారు. 6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం *ప్రత్యేక డిజిటల్ లర్నింగ్ బుక్స్*ను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.పెరుగుతున్న అడ్మిషన్లు.. రూ. 10 లక్షల నిధులు విడుదలసూర్యాపేట జెడ్పీహెచ్ఎస్‌లో గతేడాది 10వ తరగతి ఫలితాలు బాగుండటంతో పాటు మౌలిక వసతులు మెరుగుపడటంతో ఈ ఏడాది 121 మంది కొత్త విద్యార్థులు చేరారని కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా ఈ ఒక్క ఏడాదిలోనే 10,113 మంది కొత్తగా ప్రభుత్వ బడుల్లో చేరారని వెల్లడించారు. పాఠశాల అభివృద్ధికి రూ. 10 లక్షల నిధులను వెంటనే విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు కలిసి దీనిని జిల్లాలోనే బెస్ట్ స్కూల్'గా తీర్చిద్దాలని ఆకాంక్షించారు.లో బడిలోనే అల్పాహారంవిద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనంతో పాటు, రాబోయే రోజుల్లో ప్రతిరోజూ ఉదయం ఉచిత అల్పాహార పథకాన్ని ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. "ఆరోగ్యకరమైన శరీరం ఉంటేనే చురుకైన మెదడు ఉంటుంది" అంటూ విద్యార్థులు పరిశుభ్రత పాటిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. చదువొక్కటే పేదరికాన్ని జయిస్తుంది: పటేల్ రమేష్ రెడ్డిరాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ పోవాలన్నా, సమాజంలో గౌరవంగా నిలబడాలన్నా చదువొక్కటే ఏకైక మార్గం అని పేర్కొన్నారు.ప్రతి బడిని కార్పొరేట్‌గా తీర్చిదిద్దుతాం అంటూ జిల్లా అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని విద్యా రంగానికి ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. ఈ పాఠశాలను మోడల్ స్కూల్‌గా మారుస్తానని హామీ ఇచ్చారు. డిజిటల్ బోధన, డ్యూయల్ డెస్క్ బెంచీలు అందిస్తామని, హెచ్‌డీఎఫ్‌సీ ఆధ్వర్యంలో బెంచీలు, సొంత నిధులతో డిజిటల్ బోర్డులు, సైన్స్ ల్యాబ్, డైనింగ్ హాల్ వంటి వసతులు త్వరలోనే సమకూరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, ఏఎంసి వైస్ చైర్మన్ జి.శ్రీనివాస్ రావు, కౌన్సిలర్ వెంకన్న, డిఇఓ అశోక్, ఎంఈఓ శేషగాని శ్రీనివాస్ గౌడ్, హెచ్‌ఎం పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం తో తీసుకోవాల్సిన జాగ్రత్తల అవగాహన



**- నీటి అవసరం తక్కువగా ఉండే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి : ఏడి వి శ్రీనివాస్ రెడ్డి**

**ఖమ్మం, జూలై 25 (వుదయం ప్రతినిధి )**

పెనుబల్లి మండల పరిధిలోని రామచంద్రరావ్ బంజర గ్రామంలో రైతులకు ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల వైవిధ్యీకరణ, వ్యవసాయ కుంటల (ఫార్మ్ పాండ్స్ ) ప్రాముఖ్యతపై సహాయ వ్యవసాయ సంచాలకు సత్తుపల్లి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకు ( ఏ.డి.అ ) వి.శ్రీనివాస రెడ్డి సత్తుపల్లి మాట్లాడుతూ, ఎల్‌నినో అంటే ఏమిటి, ఎల్‌నినో రావడానికి గల కారణాలు దీని ప్రభావం వల్ల పంటలకు కలిగే నష్టాలు తెలియజేశారు .ఎల్‌నినో కారణంగా వర్షపాతం అస్థిరంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి అవసరం తక్కువగా ఉండే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వరి సాగుకి బదులుగా పత్తి, పెసర, మినుము, కంది, నువ్వులు , కుసుమ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. బోరు వెల్స్ ఉన్న రైతు సోదరులు కూడ వారికి ఉన్న మొత్తం విస్తీర్ణము లో కేవలం 50% మాత్రమే సాగు చేసుకోవాలి అని తెలియజేశారు. ఐఎండి వారి నివేదిక ప్రకారం ఈ సంవత్సరం వర్షాలు పడే అవకాశం చాలా తక్కువ అని మరియు సాగర్ జలాలు కూడా వచ్చే అవకాశం లేదనియు , ప్రస్తున్న వస్తున్న గోదావరి నీళ్లు కూడా కేవలం త్రాగడానికి మాత్రమే అనియు తెలియజేశారు. ఆరు తడి పంటలు అయినటువంటి జొన్న , కుసుమ, నువ్వులు సాగు చేయదలచిన రైతు సోదరులకు విత్తనాలు అందు బాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు రైతులు స్వల్పకాల వ్యవధి గల వరి రకాలను ఎంపిక చేసుకోవడంతో పాటు సాధ్యమైన చోట డైరెక్ట్ సీడ్ రైస్ ( డి ఎస్ ఆర్ ) పద్ధతిని అనుసరించడం ద్వారా నీటి వినియోగం, సాగు ఖర్చులు తగ్గుతాయని వివరించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను సమతుల్యంగా వినియోగించాలని, నేల సారాన్ని పెంపొందించేందుకు పచ్చిరొట్ట ఎరువుల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ కుంటల నిర్మాణం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి అవసరమైన సమయంలో పంటలకు జీవనాధార నీటిని అందించవచ్చని తెలిపారు. అలాగే సూక్ష్మ సేద్య పద్ధతులు, నీటి పొదుపు చర్యలను పాటించడం ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చన్నారు. రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరిస్తూ పంటల వైవిధ్యీకరణ, నీటి సంరక్షణ చర్యలు చేపట్టి వాతావరణ మార్పుల ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ అధికారి సత్తుపల్లి వి.శ్రీనివాస రెడ్డి మండల వ్యవసాయ అధికారి ఏ .వి .స్ ప్రసాద రాజు ఉద్యానవన శాఖ అధికారి నగేష్ నీటి పారుదల శాఖ ఏఈఈ నరేష్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయలక్ష్మి విద్యుత్ శాఖ ఎల్ఐ పెనుబల్లి క్లస్టర్ ఏ ఈ ఓ నరేష్ , పంచాయతీ కార్యదర్శి వి . నరేంద్ర రెడ్డి గ్రామ సర్పంచ్ గూగులోత్ హైమవతి గ్రామ పెద్దలు యలమర్తి శ్రీనివాసరావు ఆలుగోజు రామ నరసింహారావు ఇమ్మడి వెంకటేశ్వర్లు చిన్నం మల్లయ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

# వీవో నూతన కార్యాలయ పరిశీలన



**మునగాల, జూలై 25 (వుదయం):**

మునగాల మండలంలోని తాడువాయి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహిళల గ్రామ సంఘం (వీవో) కార్యాలయాన్ని ఉపకార్య నిర్వహణ అధికారి మహాలక్ష్మి పరిశీలించారు. కార్యాలయంలో చేపడుతున్న ఏర్పాట్లు, అందుబాటులో ఉండాల్సిన సౌకర్యాలు, మహిళా సంఘాల కార్యకలాపాల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. సందర్భంగా మహిళా సంఘాల బలోపేతానికి వీవో కార్యాలయం కీలకంగా పనిచేయాలని, గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి సంఘాల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మునగాల మండల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏపీఎం కరుణాకర్, తాడువాయి గ్రామ సర్పంచ్ కొలిశెట్టి రంబాయమ్మ బుచ్చి పాపయ్య, గ్రామ కార్యదర్శి, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక వాతావరణంలో తొలి ఏకాదశి

**- స్వామివారికి ప్రత్యేక పూజలు;పటేల్ రమేష్ రెడ్డి**

**సూర్యాపేట, జులై 25 : వుదయం ప్రతినిధి**

తొలి ఏకాదశి అత్యంత పవిత్రమైన పండుగ సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని ప్రముఖ ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి * పాల్గొని *స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలుపూజా కార్యక్రమాల అనంతరం ఆయన మాట్లాడుతూ తొలి ఏకాదశి శుభసందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఆయురారోగ్యాలు: శ్రీ మహావిష్ణువు ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో తులతూగాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ పవిత్ర దినాన ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉండి, దానధర్మాలు చేసి, భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

# అన్నారం షరీఫ్ దర్గా తలనీలాల అవినీతిపై విచారణ ఏది?

**అవకతవకలకు పాల్పడిన వారిని కాపాడింది ఎవరు?**
**కారకులపై చర్యలు తీసుకోకుండా అడ్డుపడ్డది ఎవరు?**
**తిరిగి విచారణ చేపట్టాలి**
**స్వేరో వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి గారె జయరాజ్ డిమాండ్**



పర్వతగిరి , జులై 25 ( వుదయం ప్రతినిధి ): పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గా లో జరిగిన తలనీలాల అవినీతి ఆరోపణలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉ ఒడడానికి కారణం ఏమిటి అని స్వెరోస్ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి గారె జయరాజ్ ప్రశ్నించారు? ఈ మేరకు ఆయన విడుదల చేసిన పత్రిక ప్రకటన ద్వారా గతం లో పత్రికల్లో వచ్చిన ఆరోపణలకు ఇన్ని రోజులు గడిచిన సరైన సమాధానం చెప్పకుండా బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం వెనక కారకులు ఎవరు అని ప్రశ్నించారు. వేలాది మంది ఎంతో భక్తి శ్రద్ధ లతో సమర్పించే తల నీలాల విషయం లో అవకతవకలు జరిగినట్టు వచ్చిన ఆరోపణలపై ఎవరు నోరు మెదపకపోవడం విచారకరం అన్నారు. విచారణ మరియు చర్యలు ఏవీ లేనప్పుడు తల నీలాల అవకతవకల్లో పెద్ద తలకాయలు ఉన్నట్టు గా భావించాలా అని ఎద్దేవ చేశారు. లక్షల రూపాయల్లో అవకతవకలు జరిగినట్టు గతం లో పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి అని ఇప్పటికైన సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆ డబ్బును రికవరి చేయాలని జయరాజ్ డిమాండ్ చేశారు.

# చిన్నారిని ఆశీర్వదించిన రాపాక ప్రశాంత్



రాయపర్తి జూలై 25 (వుదయం ప్రతినిధి): మండలం బురహాన్‌పల్లి గ్రామానికి చెందిన గాజుల శిరీష -- చిరంజీవి (ఆర్ఎంపీ) దంపతుల కుమార్తె చి. అక్షయ శ్రీ నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ మహోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాపాక ప్రశాంత్ చిన్నారిని ఆశీర్వదించి, నూతన వస్త్రాలు, బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు ఆయురారోగ్యాలతో, ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు చిన్నారికి ఆశీస్సులు అందించి కార్యక్రమాన్ని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

## చిన్నారుల నూతన ఫల--పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి జూలై 25 (వుదయం ప్రతినిధి): మండలం కొలన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాజుల చిరంజీవి కుమార్తెల నూతన ఫల--పుష్పాలంకరణ మహోత్సవ వేడుక పాలకుర్తిలోని కన్వెన్షన్ హాల్‌లో జరుగుతున్న కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాయపర్తి మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ కృష్ణమాచార్యులు హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులకు ఆశీస్సులు అందించి కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిన్నారులు ఆయురారోగ్యాలతో, ఉన్నత విద్యను అభ్యసించి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాచర్ల ప్రభాకర్, ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఎండి మహమూద్ , ఎండి అఫ్రోజ్ ఖాన్ ,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ మెడలు వంచిన రాహుల్ గాంధీ: ఎర్రబెల్లి స్వర్ణ

**ఇది దేశవ్యాప్తంగా పోరాడిన విద్యార్థుల విజయం**
**కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాకు డిమాండ్ నెరవేరింది**
**మరణించిన విద్యార్థి కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం, ఉద్యోగం ఇవ్వాలి**



హనుమకొండ, జూలై 25 (వుదయం ప్రతినిధి) : నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి, లక్షలాది మంది విద్యార్థుల అభీష్టాన్ని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు మాత్రమే దక్కుతుందని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు దాదాపు 28 రోజులుగా నిరసన తెలుపుతున్నా పట్టించుకోని ప్రధాని మోడీకి, కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అండగా నిలబడి ఉద్యమించడంతో దిగిరాక తప్పలేదని అన్నారు. ఈ దెబ్బకే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని స్పష్టం చేశారు. ?విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే ఏ ప్రభుత్వమైనా కూలిపోక తప్పదని, రాబోయే రోజుల్లో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించి రాహుల్ గాంధీని ప్రధానిని చేసేంతవరకు తమ పోరాటం ఆగేది లేదని తేల్చిచెప్పారు. ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన స్వర్ణ గారు.. బాధితులకు తగిన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే మరణించిన ప్రతి విద్యార్థి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియాతో పాటు ఇంట్లో ఒకరికి సర్కారీ ఉద్యోగం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు.

# విద్యార్థుల పోరాట ఫలితమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

- విద్యార్థుల పోరాట స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలు
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు



హనుమకొండ, జూలై 25 (వుదయం ప్రతినిధి) : నీట్ పేపర్ లీకేజ్ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజుల నుండి దేశంలో విద్యార్థులు, వామపక్ష విద్యార్థి సంఘాలు పోరాటాల ఉధృతం చేయడం వల్ల నేడు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విద్యార్థి ఉద్యమాలకు తలొగ్గి రాజీనామా చేశారని ఇది విద్యార్థుల పోరాట ఫలితమేనని, బిజెపి ప్రభుత్వం లో ఇప్పటికి మూడు సార్లు పేపర్ లీకేజ్ కావడం వల్ల లక్షల మంది విద్యార్థుల ఇబ్బందులు పడ్డారని వందలాది మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ప్రభుత్వం లీకేజీలు జరుగుతే నామమాత్రం చర్యలు తీసుకోకుండా కఠిన చర్యలు తీసుకోవడం ద్వారానే లీకేజీలు, అవకతవకలు అరికట్టవచ్చుని , ఈ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా లీకేజీ జరిగినప్పుడే చేసి విద్యార్థులకు భరోసా కలిగిస్తే 21 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే వారు కాదని, ఢిల్లీలో న్యాయం కోసం పోరాడిన విద్యార్థి యువతపై దాడులు, రక్తపాతం జరిగేవి కాదని, దీనికి ముమ్మాటిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత అని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్రాలకు ఇవ్వాలని, విద్య కేంద్రీకరణను వెనక్కి తీసుకోవాలని, భవిష్యత్తులో ఈ ఉద్యమ స్ఫూర్తిని తీసుకొని అనేక ఉ ద్యమాలు విద్యార్థులను ఏకం చేసి ఐక్యం చేసి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు

# లయన్స్ క్లబ్ వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఆషాఢ మాస గోరింటాకు సంబరాలు



తొర్రూర్, జూలై 25, (వుదయం ప్రతినిధి): భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస గోరింటాకు సంబరాలను లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ ఉ ఫ్యామిలీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు సంప్రదాయ చీరలు ధరించి, గోరింటాకు అలంకరణలతో ఉత్సాహంగా పాల్గొని ఆషాఢ మాస విశిష్టతను ప్రతిబింబించారు. మహిళలందరూ పరస్పరం గోరింటాకు పెట్టుకుని ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. చిన్నారులు కూడా పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం, మహిళల్లో ఐక్యతను పెంపొందించడం మరియు కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు శు భాకాంక్షలు తెలియజేసి, గోరింటాకు ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం అందరూ కలిసి సాంస్కృతిక వాతావరణంలో వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ వైస్ ప్రెసిడెంట్ లయన్ బుదారపు పద్మ, జాయింట్ సెక్రటరీ లయన్ కందకట్ల సులోచన,ఆడీషనల్ ట్రెజరర్ లయన్ పద్మం అనురాధ, లయన్ వనం భవాని,లయన్ సంధ్య రాణి, లయన్ పారిపల్లి స్వాతి, లయన్ రాజేశ్వరి, లయన్ శైలజ, లయన్ వీణ, లయన్ యమున, మహిళలు, కుటుంబ సభ్యులు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైభవంగా తొలి ఏకాదశి, గిరిప్రదక్షిణ వేడుకలు

**గోవింద నామస్మరణలతో మారుమోగిన దోనగుట్ట**
**భక్తులకు 'సిద్ధ జలధార' దోనె జల ప్రోక్షణ**



హనుమకొండ టౌన్, జూలై 25 (వుదయం ప్రతినిధి) : హనుమకొండ హంటర్ రోడ్డులోని ప్రసిద్ధ స్వయంభూ శ్రీ త్రివేదాద్రి సంతోష లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆషాఢ శు ద్ధ తొలి ఏకాదశి పర్వదిన మహోత్సవం శనివారం రోజున అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ నరసింహస్వామి గిరిప్రదక్షిణ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, శ్రీమన్నారాయణ నామస్మరణలు చేయడంతో ఆలయ ప్రాంగణమంతా మారుమోగింది.

?ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గ్రంధి సూర్యనారాయణ - సత్యవతి దంపతులు మాట్లాడుతూ... అత్యంత దుర్లభమైన, మహోన్నతమైన తొలి ఏకాదశి పర్వదినాన స్వామివారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. కొండపై పెద్ద దివ్వె ఆకారంలో నిరంతరం జీవజలంతో నిండి ఉ ండే దివ్య జలధారయే మన "దోనె" అని తెలిపారు. పూర్వం హిమాలయాల నుండి వచ్చిన రుషులు, సిద్ధ పురుషులు ఈ దోనె వద్దనే సంధ్యావందనం చేసేవారని, నేటికీ ప్రతి ముఖ్య ఏకాదశి నాడు రుషులు సూక్ష్మరూపంలో వచ్చి ఈ పవిత్ర దోనె వద్ద జల ప్రోక్షణ పొందుతారని భక్తుల విశ్వాసమని వివరించారు.

?సిద్ధ జల ప్రోక్షణ మహత్యం:

ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల వెంకటరమణాచార్యులు మాట్లాడుతూ... సిద్ధ జలధార "దోనె" జలానికి విశేషమైన మహిమ ఉందన్నారు. ఈ పవిత్ర జలాన్ని తలపై ప్రోక్షించుకుని, తీర్థ ప్రసాదంగా స్వీకరించడం వల్ల భౌతిక, మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా, ఎందరో భక్తుల దీర్ఘకాలిక రోగాలు, రుగ్మతలు తొలగిపోతాయని తెలిపారు.

?ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, అర్చక బృందం, డిసిసి సభ్యులు మామిండ్ల సురేష్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొందారు. భక్తులందరికీ విశేష పూజల అనంతరం ప్రసాద వితరణ గావించారు.

# అంతర్జాతీయ వేదికపై మెరిసిన ఫెర్టీ9 వరంగల్

*ప్రపంచ సదస్సుల్లో ఫెర్టీ9 పరిశోధనలకు విశేష గుర్తింపు*
*ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవం సందర్భంగా నీడిల్-ఫ్రీ ఐవిఎఫ్ సేవలు ప్రారంభించిన ఫెర్టీ9*
*ఏఐ ఆధారిత ఫెర్టిలిటీ సేవలతో ముందుకు ఫెర్టీ9*




హనుమకొండ, జూలై 25 (వుదయం ప్రతినిధి) ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవం సందర్భంగా తెలంగాణకు చెందిన ప్రముఖ ఫెర్టిలిటీ కేర్ నెట్‌వర్క్ ఫెర్టీ9 అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు పొందింది. జూనం=జు-2026, టోక్యోలో జరిగిన అంతర్జాతీయ సదస్సు,ూూౌ×=జు కాన్ఫరెన్స్‌లలో మొత్తం 19 పరిశోధనా పత్రాలు, ఒక ఓరల్ ప్రజెంటేషన్‌ను ఫెర్టీ9 వైద్య నిపుణులు సమర్పించారు.

గత ఐదేళ్ల ×ఖ× చికిత్సలపై నిర్వహించిన పరిశోధనలో ఆలస్య వివాహాలు, ఉద్యోగ ఒత్తిడి, నైట్ షిఫ్ట్‌లు,ాజూూ, పురుషుల్లో వీర్య నాణ్యత తగ్గడం వంటి అంశాలు సంతానోత్పత్తిపై ప్రభావం చూపుతున్నాయని వెల్లడించారు.

ఈ సందర్భంగా ఫెర్టీ9 వరంగల్ డిప్యూటీ మెడికల్ డైరెక్టర్ డా. అనూష కూషణపల్లి మాట్లాడుతూ, సరైన సమయంలో నిపుణులను సంప్రదించి ఆధునిక ఫెర్టిలిటీ చికిత్సలు తీసుకుంటే విజయావకాశాలు పెరుగుతాయని తెలిపారు. ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫెర్టీ9 తన 11 కేంద్రాల్లో నీడిల్-ఫ్రీ ×ఎఫ్ సేవలను ప్రారంభించింది. అలాగే ాూ× ఆధారిత ఫెర్టిలిటీ పరిశోధనలు, ఇంప్లాంటేషన్ వైఫల్యాలు మరియు గర్భస్రావాల నివారణ కోసం ప్రత్యేక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు దిశగా చర్యలు చేపడుతున్నట్లు సంస్థ వెల్లడించింది.

# సోమారం లో తొలి ఏకాదశి రోజు వినాయక రైస్ మిల్ ప్రాంగణంలో మొక్కలు నాటిన కార్యక్రమం..

**జిల్లా సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సంధ్యారాణి**
**పర్యావరనం పరిరక్షణ ప్రజలందరి బాధ్యత**
**పర్వతగిరి తహసీల్దార్ టీ. వెంకటస్వామి**



పర్వతగిరి, జూలై 25 ( వుదయం ప్రతినిధి ):రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన హరితహారం, వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సూచన మేరకు జిల్లా సివిల్ సప్లై వరంగల్ కు కేటాయించిన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా పర్వతగిరి మండలం సోమారం గ్రామంలోని వినాయక రైస్ మిల్ ప్రాంగణంలో జిల్లా సివిల్ సప్లై ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.


జిల్లా సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సంధ్యారాణి మాట్లాడుతూ... మానవ మనుగడకే మొక్కలు వృక్షం లు గా పెరిగి మానవులకు, ప్రతి జీవులకు ఆక్సిజన్ అందిస్తూ వర్షములకు మొక్కలు జీవనధారమని, ప్రతి మంచి ప్రతి సంవత్సరం ఐదు మొక్కలు నాటి మన మానవహారాన్ని రక్షించుకోవాలని కోరారు.

తహసీల్దార్ టి.వెంకట స్వామి మాట్లాడుతూ... మండలంలోని 33 గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచులు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ఐదు మొక్కలు చొప్పున అందించి మొక్కలు నాటే కార్యక్రమంలో మన మండలం ముందు ఉండాలని సర్పంచ్ లకు చూసించారు.

ఈ కార్యక్రమంలో డి.సి.ఎస్.ఓ కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ స్థానిక సర్పంచ్ వేల్పుల శ్రీనివాస్, మండల తహసిల్దార్ వెంకటస్వామితో కలిసి మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఓనర్ ధర్మిని యాకాంబరం, స్థానిక జిపిఓ జి సారంగపాణి, స్థానిక పంచాయతీ కార్యదర్శి మమత, రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు గడ్డం బాబు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల, పురుగు మందుల దుకాణాలపై వ్యవసాయ అధికారుల తనిఖీలు.



అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు -- నిషేధిత గడ్డి మందుల విక్రయంపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక.పరకాల, జూలై 25 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని ఎరువులు, పురుగు మందుల షాపుల్లో శనివారం వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పరకాల మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) ఎస్. శ్రీనివాస్, శ్యాంపేట మండల వ్యవసాయ అధికారి కుమారి మార్క ప్రియదర్శిని, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) రజా, శరత్ పాల్గొన్నారు. తనిఖీల సందర్భంగా రైతులకు స్పష్టంగా కనిపించే విధంగా ప్రతి దుకాణంలో స్టాక్ వివరాలు, ధరల పట్టికలను తప్పనిసరిగా ప్రదర్శించాలని డీలర్లను ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు డీఏపీ, యూరియా తదితర ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే డీలర్ల లైసెన్సులను సస్పెండ్ లేదా రద్దు చేస్తామని హెచ్చరించారు. అలాగే నిషేధిత గడ్డి మందులను విక్రయించే డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రతి దుకాణంలో స్టాక్ రిజిస్టర్లను నిబంధనల ప్రకారం క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, నాణ్యమైన ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అందుబాటులో ఉండేలా డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వ్యవసాయ అధికారులు సూచించారు.

# కురుమ కులస్తుల ఆధ్వర్యంలో అక్కా మాంకాళి వీరన్నదేవులకు బోనాలు సమర్పణ


**కురుమ కులస్తులతో పాటు బోనం ఎత్తుకున్న గ్రామ సర్పంచ్ వినోద్ కుమార్.**



ఖానాపురం, జులై 25 (వుదయం ప్రతినిధి):తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన అక్క మాంకాళి వీరన్నదేవులకు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నట్లు కురుమ కులస్తులు తెలిపారు. మండలంలోని కొత్తూరు గ్రామంలోని అక్క మహంకాళి వీరన్న దేవుళ్లకు తొలి ఏకాదశి పండుగ సందర్భంగా కురుమ కులస్తులతో పాటు గ్రామ సర్పంచ్ జాటోత్ కుమార్ బోనం ఎత్తుకొని అక్క మహంకాళి వీరన్నదేవుళ్లకు కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కురుమ కుల పెద్దలు మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురవాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని పిల్లాపాపలు సుఖ సంతోషంగా ఉండాలని అక్కా మహంకాళి వీరన్నదేవుళ్లను కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆరె సంపత్ కుమార్, కురుమ కుల పెద్దమనుషులు కొమ్ము రాజు, బలుగులుగు బిక్షపతి, కడారి సాంబయ్య, వార్డు సభ్యుడు జాటోతు బాలు, నాయకులు భైరవైన సురేష్, బాలుగు లక్ష్మణ్, నాంచారి కుమారస్వామి, యమ్మ కొమురయ్యతోపాటు కురుమ కులస్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మిరప విత్తనాలు మొలకెత్తక రైతుల ఆందోళన.

**పరకాలలో సీడ్స్ దుకాణం ఎదుట నిరసన.. నాణ్యతపై విచారణ, నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్.**



పరకాల జూలై 25 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని జయ డీలక్స్ రోడ్డులో ఉన్న ఆర్కే సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో కొనుగోలు చేసిన మిరప విత్తనాలు మొలకెత్తకపోవడంతో పలువురు రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం బాధిత రైతులు దుకాణం ఎదుటకు చేరుకుని తమకు జరిగిన నష్టంపై నిరసన తెలిపారు. రైతుల వివరాల ప్రకారం, సుమారు 15 రోజుల క్రితం డీఎస్‌పీఎల్ కంపెనీకి చెందిన దామిని--541 మిరప విత్తనాలను దాదాపు రూ. లక్షకు పైగా విలువతో కొనుగోలు చేసి పొలాల్లో విత్తారు. సాధారణంగా నాలుగు నుంచి పదకొండు రోజుల్లో మొలకెత్తాల్సిన విత్తనాలు ఇప్పటివరకు మొలకెత్తకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యామని వారు తెలిపారు. **పెట్టుబడి, శ్రమ వృథా:**నాణ్యమైన విత్తనాల పేరుతో విక్రయించినప్పటికీ మొలకలు రాకపోవడంతో తిరిగి విత్తనాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సాగు ఖర్చులు భారీగా పెరిగిన తరుణంలో ఈ ఘటనతో పెట్టుబడి, సమయం, శ్రమ అన్నీ వృథా అయ్యాయని వాపోయారు. వ్యవసాయ శాఖ విచారణ చేపట్టాలి: ఈ ఘటనపై వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి సంబంధిత విత్తనాల నాణ్యతపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. పూర్తి నష్టపరిహారం అందించాలి: మొలక రాకపోవడంతో తమకు జరిగిన ఆర్థిక నష్టాన్ని అధికారులు అంచనా వేసి పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరారు. రైతుల కష్టార్జిత పెట్టుబడులతో చెలగాటమాడే వారిపై ఉదాహరణాత్మక చర్యలు తీసుకున్నప్పుడే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని హెచ్చరించారు.

# అన్నారం దర్గాలో భారీ కుంభకోణం

## అవినీతి అక్రమార్కుడికే మళ్లీ తలనీలాల టెండర్!

- రెండు సంవత్సరాల క్రితం రూ. 60 లక్షల విలువైన తలనీలాలు మాయం..
- కలెక్టర్, వక్ఫ్ బోర్డు విచారణ నివేదికలను బేకాతర్ చేసిన అధికారులు..
- బహిరంగ వేలం లేకుండా గుట్టుచప్పుడు కాకుండా మూడేళ్ల టెండర్ కరారు..

**ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు స్పందించాలని ప్రజల డిమాండ్...**



పర్వతగిరి, జూలై 25 ( వుదయం ప్రతినిధి ):
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలోని ప్రముఖ ముస్లిం పుణ్యక్షేత్రం హజరత్ యాకూబ్ షా వలి బాబా దర్గాలో భారీ అవినీతి అక్రమాలు వెలుగుచూశాయి. గత రెండేళ్ల క్రితం నుండి సుమారు 60 లక్షల రూపాయల విలువైన భక్తుల తలనీలాలను గుట్టుచప్పుడు కాకుండా మాయం చేసి అమ్ముకున్న వ్యక్తికే, రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధికారులు తిరిగి మూడేళ్ల పాటు టెండర్‌ను దారాదత్తం చేయడం స్థానికంగా తీవ్ర దుమారం రేపుతోంది.

**కలెక్టర్ విచారణను సైతం పక్కనబెట్టి..!**

నిబంధనల ప్రకారం దర్గా తలనీలాల సేకరణ టెండర్‌ను హైదరాబాద్‌లోని వక్ఫ్ బోర్డు కార్యాలయం ద్వారా బహిరంగ వేలం వేసి కేటాయించాల్సి ఉంటుంది. అయితే గత రెండు సంవత్సరాలుగా అన్నారం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఎలాంటి అధికారిక టెండర్ లేకుండానే దర్గాలోని తలనీలాలను సేకరించి, సుమారు రూ. 60 లక్షల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టాడు. ఈ అక్రమాలపై వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి విచారణ చేపట్టారు. దర్గాలో భారీగా అవినీతి, అక్రమాలు జరిగినట్లు నిర్ధారిస్తూ కలెక్టర్ రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు నివేదిక కూడా పంపారు.

అంతేకాకుండా, జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్, దర్గా సూపరింటెండెంట్ ముంతాజ్ హుస్సేన్‌లు సైతం సదరు వ్యక్తి రెండేళ్ల పాటు అక్రమంగా తలనీలాలను తరలించినట్లు రాతపూర్వకంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓకు నివేదించారు. ఇంతటి స్పష్టమైన ఆధారాలు, నివేదికలు ఉన్నప్పటికీ ఉన్నతాధికారులు సదరు అక్రమార్కుడిపై చర్యలు తీసుకోకపోగా.. అతనికే వత్తాసు పలకడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**గుట్టుగా మూడేళ్ల టెండర్ కరారు!**

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అదే వ్యక్తికి ఈ ఏడాది (2026) నుండి మరో మూడు సంవత్సరాల పాటు తలనీలాల టెండర్‌ను కట్టబెట్టడం వెనుక పెద్ద ఎత్తున ముడుపులు చేతులు మారాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బహిరంగ వేలం నిర్వహించకుండా, నిబంధనలకు విరుద్ధంగా గుట్టుచప్పుడు కాకుండా టెండర్ పత్రాలు రాసివ్వడంపై మైనారిటీ వర్గాలు మండిపడుతున్నాయి. కొందరు స్వార్థపరులైన అధికారుల మూలంగా వక్ఫ్ బోర్డు ప్రతిష్ట పూర్తిగా మసకబారుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**తక్షణమే టెండర్ రద్దు చేయాలి: గ్రామస్తుల డిమాండ్**

ఈ అక్రమ టెండర్ వ్యవహారంపై వరంగల్ జిల్లా కలెక్టర్, వక్ఫ్ బోర్డు చైర్మన్, సీఈఓ మరియు స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు తక్షణమే స్పందించాలని ముస్లిం మైనారిటీ నాయకులు, అన్నారం గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గత రెండేళ్లుగా సదరు వ్యక్తి దర్గా నుండి మాయం చేసిన రూ. 60 లక్షల సొమ్మును రికవరీ చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా కట్టబెట్టిన నూతన టెండర్‌ను రద్దు చేసి, వెంటనే పారదర్శకంగా బహిరంగ వేలం నిర్వహించాలని వారు కోరుతున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# సిపిఎస్ రద్దు చేయాలి: 'జన జాగరణ యాత్ర'లో డిమాండ్

- ధర్మపురిలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల భారీ బైక్ ర్యాలీ





ధర్మపురి జులై 25 (వుదయం ప్రతినిధి) కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే ప్రధాన ధ్యేయంతో తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం చేపట్టిన జన జాగరణ యాత్ర" శనివారం ధర్మపురి పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు భారీ ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, పట్టణ వీధుల్లో మాకు పాత పెన్షన్ విధానమే కావాలి అంటూ హోరెత్తించేలా నినాదాలు చేశారు.

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అందుబాటులో లేకపోవడంతో, స్థానిక శాసనసభ్యుల నివాస ప్రాంగణంలో పురపాలక అధ్యక్షురాలు వేముల నాగ లక్ష్మికి ఉద్యోగ నాయకులు వినతిపత్రం సమర్పించారు. రాబోయే శాసనసభ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చారు.సంఘ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కు అయిన పాత పెన్షన్‌ను పునరుద్ధరించి ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రస్తుత సీపీఎస్ విధానంలో విరమణ పొందిన వారికి నెలకు రూ. 5,000 కంటే తక్కువ పెన్షన్ వస్తోందని, ఇది కనీస జీవనానికి కూడా సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ రద్దు పోరాటంలో భాగంగా నిర్వహించనున్న "చలో ఆగస్టు 23" భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్క ఉద్యోగి తమ కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఉద్యోగుల కష్టార్జితం నుంచి ప్రతి నెలా రూ. 200 కోట్లను స్టాక్ మార్కెట్‌లో పెడుతూ వారి భవిష్యత్తును జూదంలో పడేస్తున్నారని రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్ విమర్శించారు. పాత పెన్షన్ పునరుద్ధరించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సర్వ సతీష్, కోశాధికారి గొల్లపల్లి మహేష్ గౌడ్, ఇతర రాష్ట్ర, జిల్లా నాయకులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెయిన్ రోడ్డు అభివృద్ధికి పట్టణ వాణిజ్యవ్యాపారస్తులు పెద్దమనస్సు తో సహకరించాలి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య



పెద్దపల్లి జులై 25 (వుదయం ప్రతినిధి) పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని జండా చౌరస్తా నుండి మజీద్ వరకు గల మెయిన్ రోడ్ ( వెడల్పు )అభివృద్ధికి వ్యాపార,వాణిజ్య యజమానులు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అన్నారు ఈరోజు ఉదయం జండా చౌరస్తా వద్ద గల మున్సిపల్ సముదాయ భవనాన్ని, పోస్ట్ ఆఫీస్ మరియు దీూచీ కార్యాలయ ప్రహరీ గోడను తొలగించడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా జెండా చౌరస్తా నుండి మజీద్ రోడ్డు వరకు ప్రతిరోజు రద్దీ ఎక్కువ ఉన్నందున గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఉ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయ రమణారావు గారి ఆదేశాల మేరకు రోడ్డు అభివృద్ధి చేయడం జరుగుతుందని గ్రామపంచాయతీ పాత రోడ్డు 80 ఫీట్లు ఉన్నప్పటికీ మున్సిపల్ కౌన్సిల్ 60 ఫీట్లకు ఏకగ్రీవంగా తీర్మానం చేయగా వ్యాపారస్తులు,ఇంటి యజమానుల కోరిక మేరకు గౌరవ ఎమ్మెల్యే గారు 55 ఫిట్లకు నిర్ణయించడం జరిగిందని దుకాణ యజమానులందరు వారు స్వచ్ఛందంగా రెండు,మూడు రోజుల్లో తొలగించుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని దయచేసి పట్టణ మెయిన్ రోడ్డు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు మంథని నర్సింగ్, కొట్టె స్వరూప సదానందం, మోలుగురి కమల్, దొడ్డుపల్లి జగదీష్, అస్లాం పర్వేజ్,హీన యబ, గంగుల సంధ్యారాణి సతీష్, తూముల లత శుభాష్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్,వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్,సానిటరీ ఇన్స్పెక్టర్లు పులిపాక రాజు, రామ్మోహన్ రెడ్డి,జవాన్ అనిల్,మున్సిపల్ సిబ్బంది గోడిసేలా శ్రీనివాస్,శంకర్, భూమేష్,శ్రీకాంత్, రసూల్,సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి వేడుకలు...



కోరుట్ల జులై 25 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మూలవిరాట్ ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు పుష్పాలతో అలంకరణ చేసిన ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ ప్రధాన అర్చకులు బిర్నంది నర్సింహచారి చెల్లించుకున్నారు తొలి ఏకాదశి సందర్భంగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు అలాగే జగిత్యాల జిల్లా ఫస్ట్ అడిషనల్ జడ్జ్ సునీత రవీందర్ రెడ్డి కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి పావని వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు వేద ఆశీర్వచనాన్ని అందించగా కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు స్వరూపారాణి సత్య రావు ఆధ్వర్యంలో వాళ్ల అమ్మ సావిత్రి దేవి శ్రీ వెంకటేశ్వర వ్రతకల్పం బుక్కులను భక్తులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆలయ మాజీ కమిటీ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ కటుకం దివాకర్ కోట గంగాధర్ గోడికే రాములు చిలువేరి విజయ్ కుమార్ చిట్యాల పద్మ ఏజీపీ రాజేష్ ఖన్నా కోర్టు పోలీస్ సిబ్బంది పలువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదలు జరిగిన పట్టించుకోని అధికారులు..!!



జూలై 25 వుదయం ప్రతినిధి
జగిత్యాల జిల్లా ఐతుపల్లి గ్రామం బస్ సెల్టార్ ముందు మూడు కూడాలి కలిగిన రోడ్డుకి స్పీడ్ బ్రేకర్స్ అనేది లేదు. పెగడపల్లి నుండి గంగాధర కి ప్రధాన రహదారి అయిన ఎన్నో ఏండ్లనుండి ఆ రోడ్డుపై ప్రమాదలు జరిగిన పట్టించుకునే అధికారులు లేరు.స్పీడ్ బ్రేకర్స్ లేనందున వాహనాలు నెమ్మదిగా వెళ్లే అవకాశం లేనందున ప్రయానికులకు ఇబ్బంది కరంగా మారింది. ఈ సందర్బంగా అధికారులు స్పంచాలని స్థానిక ప్రయానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బీసీ , ఎస్సి , ఎస్టీ -జెఏసి ఆధ్వర్యంలో కాలనీ వాసుల సమస్యల కరపత్రం..!!



మాల్యాల మండలం జూలై 25 ( వుదయం ప్రతినిధి )
బీసీ , ఎస్సి , ఎస్టీ -జెఏసి ఆధ్వర్యంలో డా.విశారదన్ మహారాజ్ 1లక్ష కిలో మీటర్ల మా భూమి రథ యాత్ర లో భాగంగా ,జూలై 28,మంగళవారం రోజున సందర్శించబోయే మల్యాల మండలం నూకపల్లి ఇందిరమ్మ డబుల్ బెడ్రూం కాలనీలో ముందస్తుగా రోడ్ నెం.1 నుండి రోడ్ 17 వరకు కరపత్రాలు ఇంటింటికీ పంచుతూ అందరిని సిద్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు దువ్వాక శివ మహారాజ్, బీసీ ఎస్సి ఎస్టీ -జెఏసి నాయకులు,బొల్లరపు, స్వామి, కలీల్ ,రామగిరి రమేష్,పన్నీరు శేఖర్,వేణుగోపాల్,చంద్రయ్య,రోహిత్, డిఎస్పి జగిత్యాల జిల్లా నాయకులు,ఉపేంద్ర, ప్రణీత్, తరుణ్,బాబు , పాల్గొన్నారు.

# తాళ్లచేరువు కట్టను సందర్శించిన ఎండోమెంట్ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ మాడవేణి నరేష్



కోరుట్ల జులై 25 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అభివృద్ధిలో భాగంగా తాళ్లచేరువు కట్టను 2కోట్ల రూపాయల నిధులతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచడానికి నిర్మాణ పనులు ప్రారంభించి కట్టను వెడల్పు చేశారు కానీ కట్టపై ఉన్న గంగమ్మ దేవాలయం ముందర రోడ్ చాలా చిన్నగా ఉండడాన్ని గమనించి శనివారం ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ మాడవేణి నరేష్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు చెట్లపెల్లి సాగర్ మ్యాకల గణేష్ యువ మోర్చా అధ్యక్షులు దమ్మ సంతోష్ రెడ్డి లతో కలిసి సందర్శించి గుడి ముందర రోడ్డును వెడల్పు చేయాలని కాంట్రాక్టర్ ను కోరారు

# వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి జులై 25 (వుదయం విలేకరి) తోలి ఏకాదశి పార్వదినాన్ని పురస్కరించుకొని మెట్ పల్లి పట్టణంలోని గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు మెట్ పల్లి మున్సిపల్ వైస్ చేర్మెన్ ఒంకార్ నవీన్ పలువురు మున్సిపల్ కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# నిర్మాణంలో ఉన్న నూతన భవన పనుల పురోగతి పరిశీలన...

## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



మెట్ పల్లి జులై 25 (వుదయం విలేకరి) మెట్ పెల్లి పట్టణ కేంద్రంలోని నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న నూతన ఆసుపత్రి భవనాన్ని సందర్శించి జరుగుతున్న పనులలో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్దేశిత గడువు లోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు మెట్ పెల్లి మండలం అమ్మక్క పేట అర్బన్ కాలనీ లోని నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీ హెచ్ సి) భవనాన్ని కూడా పరిశీలించి పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు ఈ పరిశీలనలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు జిల్లా వైద్య అధికారి సుజాత ఆసుపత్రి సుపరేండెంట్ సాజిద్ అహ్మద్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ తహసీల్దార్ నీతా ఎంపిడివో వైద్యులు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ విద్యార్థుల ఘన విజయం ఖుతుబోద్దీన్ పాషా



మెట్‌పల్లి జులై 25 (వుదయం విలేకరి) కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడం దేశంలోని విద్యావేత్తలు విద్యార్థి లోకం సాధించిన ఘన విజయమని మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా అన్నారు ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేస్తోందని ఆరోపించారు దేశంలో వరుసగా జరుగుతున్న పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు అవకతవకలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడిందని మండిపడ్డారు విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ వివిధ విద్యార్థి సంఘాలు చేపట్టిన పోరాటాల ఫలితంగానే కేంద్ర మంత్రి తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు భవిష్యత్తు లోనైనా కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా పారదర్శకమైన రీతిలో పోటీ పరీక్షలను నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు

# చింతలపేట హత్య బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం...

**ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**బాధిత కుటుంబానికి ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం పరిహారం అన్ని ప్రభుత్వ సహాయాలు అందించాలి...**

**నిందితులకు జీవిత ఖైదు పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేపట్టాలి...**



మెట్‌పల్లి జులై 25 (వుదయం ప్రతినిధి) చింతలపేట గ్రామంలో హత్యకు గురైన బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని నిందితులకు చట్ట ప్రకారం జీవిత ఖైదు పడేలా అధికారులు సమర్థవంతంగా వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం మెట్‌పల్లి మండలం చింతలపేట గ్రామంలో హత్యకు గురైన కర్రె సునీత కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యంగా ఉండాలని సూచించారు అనంతరం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఈ హత్య అత్యంత దారుణమైనదని సభ్య సమాజం మొత్తం ఇటువంటి ఘటనలను ఖండించాలన్నారు పరువు హత్యలు జుగుప్సాకరమైనవని సమాజంలో ఇటువంటి ఘటనలకు ఏమాత్రం తావు ఉండకూడదని పేర్కొన్నారు అనంతరం హత్య కేసు దర్యాప్తు పురోగతిపై సంబంధిత పోలీసు రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు కేసు దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేపట్టి నిందితులకు జీవిత ఖైదు పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు నిందితులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోకుండా వారికి జీవిత ఖైదు పడే వరకు ఎస్సీ ఎస్టీ కమిషన్ ఈ కేసును పర్యవేక్షిస్తుందని స్పష్టం చేశారు బాధితురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారని వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు కుటుంబానికి ఎస్సీ ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం ప్రకారం అందాల్సిన పరిహారం పునరావాసం ఇతర ప్రభుత్వ సహాయాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు అలాగే కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు అవసరమైన అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు గత వారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా 4 లక్ష 12 వేల 500 రూపాయల పరిహారం అందజేశారని తెలిపారు చార్జిషీట్ దాఖలు చేసిన అనంతరం ఎస్సీ ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం ప్రకారం మిగిలిన పరిహారం కూడా విడుదల చేయడంతో పాటు బాధితురాలి పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశాలు ప్రభుత్వ ఉద్యోగానికి సంబంధించిన నిబంధనల మేరకు సహాయం ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం తరఫున అందాల్సిన ఇతర అన్ని సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు అనంతరం క్షేత్ర పర్యటనలో ఉన్న జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మెట్పల్లి లోనీ విధిత్ రెడ్డి గార్డెన్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత ఆర్డిఓ నరసింహారావు డీఎస్పీ రాములు ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు ప్రవీణ్ నీలాదేవి రాంబాబు శంకర్ ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజకుమార్ ఈడి ఎస్సీ కార్పొరేషన్ కిషోర్ తాశీల్దార్ నీతా స్థానిక ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు పోలీసు అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# 1/70 చట్టం ఉల్లంఘన: అధికారుల వైఫల్యం




**భద్రాచలం వుదయం ప్రతినిధి**

ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో గిరిజనుల హక్కులకు రక్షణ కల్పించే 1/70 చట్టం అమలులో తీవ్ర నిర్లక్ష్యం నెలకొందని, ప్రభుత్వ భూములు వరుసగా ఆక్రమణలకు గురవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మౌనం వీడకపోవడం అత్యంత ఆందోళనకరమని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం భద్రాచలంలోని ఐటిడిఏ కార్యాలయ ఆవరణలో ఆదివాసి సంఘాల నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలు అంశాలను ప్రస్తావించారు.భద్రాచలం పేరుకు మాత్రమే ఏజెన్సీ ప్రాంతంగా కొనసాగుతోందని, కానీ గిరిజనుల భూములను, ప్రభుత్వ భూములను రక్షించాల్సిన చట్టాలు కేవలం పుస్తకాలకే పరిమితమయ్యాయని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ, ఐటిడిఏ, స్థానిక పరిపాలనా వ్యవస్థలు తమ బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. గిరిజన మార్ట్ సమీపంలోని జీసీసీ భూమి ఆక్రమణ ఒక్కటే కాదని, భద్రాచలం పట్టణంలోని అనేక ప్రభుత్వ స్థలాలు క్రమంగా ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లిపోయాయని తెలిపారు. కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు కళ్లముందే ఆక్రమణకు గురవుతున్నా వాటిని అడ్డుకునే చర్యలు కనిపించడం లేదన్నారు. ప్రభుత్వ భూముల చుట్టూ ప్రహరీలు లేకపోవడం, హెచ్చరిక బోర్డులు తొలగిపోవడం, నిరంతర పర్యవేక్షణ లేకపోవడం కూడా ఆక్రమణలకు కారణమవుతోందని పేర్కొన్నారు.ఆదివాసి సంఘాల తరఫున కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, సబ్ కలెక్టర్, తహసీల్దార్‌లకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా వాటిపై ఎలాంటి పురోగతి లేదన్నారు. ప్రతి ఫిర్యాదు కార్యాలయాల్లోనే ఆగిపోతుందని, బాధ్యులపై చర్యలు తీసుకునే పరిస్థితి కనిపించడం లేదని ఆరోపించారు. ప్రజలు అధికారులను ఆశ్రయిస్తే సమస్యల పరిష్కారం కాకుండా కాలయాపన మాత్రమే జరుగుతోందని విమర్శించారు.గతంలో అప్పటి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శరత్ ఐఏఎస్ ప్రత్యేక చొరవతో భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహించారని గుర్తు చేశారు. సర్వే అనంతరం ప్రభుత్వ భూములను గుర్తిస్తూ బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ఆక్రమణలను అడ్డుకునే చర్యలు ప్రారంభించారని తెలిపారు. అయితే ప్రస్తుతం ఆ సర్వే నివేదిక ఏమైందో, బోర్డులు ఎందుకు కనిపించడం లేదో, అప్పట్లో గుర్తించిన ప్రభుత్వ భూముల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములపై ఆక్రమణలు జరుగుతున్న సమయంలో రెవెన్యూ శాఖ, పంచాయతీ అధికారులు ఎలాంటి తనిఖీలు నిర్వహిస్తున్నారో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. పట్టణంలో విచ్చలవిడిగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణం జరుగుతున్నప్పటికీ నిర్మాణ అనుమతులు, భూ యాజమాన్య పత్రాలు, భవన నిబంధనల అమలుపై ఎలాంటి పరిశీలన జరుగుతున్నట్లు కనిపించడం లేదని విమర్శించారు. చట్టవిరుద్ధ నిర్మాణాలపై వెంటనే విచారణ జరిపి అవసరమైతే కూల్చివేత చర్యలు చేపట్టాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల భూములను ఇతరుల పేర్లకు మార్చడం, ప్రభుత్వ భూములను ఆక్రమించడం, నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్లు జరగడం వంటి అంశాలపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల పూర్తి జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచి, ప్రతి భూమికి సరిహద్దు రాళ్లు, రక్షణ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.భద్రాచలం అభివృద్ధి పేరుతో ప్రభుత్వ భూములు మాయం కావడం సమాజానికి మంచిది కాదని, ప్రభుత్వ ఆస్తులను కాపాడటం ప్రతి అధికారికి రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడితేనే భవిష్యత్తులో ప్రజా అవసరాలకు పాఠశాలలు, ఆసుపత్రులు, గిరిజన సంక్షేమ భవనాలు, పార్కులు, కార్యాలయాలు నిర్మించే అవకాశం ఉంటుందని చెప్పారు.ఆక్రమణలపై తక్షణ చర్యలు తీసుకోకపోతే జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామని హెచ్చరించారు. అవసరమైతే న్యాయపరమైన పోరాటం కూడా చేస్తామని స్పష్టం చేశారు. గిరిజనుల హక్కులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం గోండ్వానా సంక్షేమ పరిషత్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొమరం భద్రమ్మ, కారం సావిత్రి, మీడియం భద్రమ్మ, కాకా లక్ష్మి తదితర ఆదివాసి సంఘాల నాయకులు, మహిళా ప్రతినిధులు పాల్గొని ప్రభుత్వ భూముల రక్షణ, 1/70 చట్టం కఠిన అమలు, ఆక్రమణల తొలగింపు, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# నరసాపురం పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో రాహుల్ భరోసా



**భద్రాచలం/దుమ్ముగూడెం వుదయం ప్రతినిధి**

గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. విద్యార్థులు చదువులో రాణించాలంటే పాఠశాలల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, సురక్షితమైన భవనాలు, పరిశుభ్రమైన వాతావరణం వంటి కనీస సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. శనివారం దుమ్ముగూడెం మండలంలోని నరసాపురం గ్రామంలో ఉన్న సూది రెడ్డి నాగిరెడ్డి - ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ కలిసి సందర్శించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతుల పరిస్థితిని స్వయంగా పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవోలకు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పూజారి రత్నకుమారి, ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. చిన్నారులు పుష్పగుచ్ఛాలు అందించి అతిథులను ఆహ్వానించగా, పాఠశాల ఆవరణ సందడి వాతావరణాన్ని సంతరించుకుంది. అనంతరం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవో ప్రారంభించారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. పాఠశాలలు విద్యాబోధన కేంద్రాలుగానే కాకుండా ప్రకృతి పరిరక్షణకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.తదుపరి పాఠశాలలోని తరగతి గదులు, ప్రయోగశాల, గ్రంథాలయం, క్రీడా మైదానం, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు, విద్యార్థుల కూర్చునే ఏర్పాట్లు, పాఠశాల ప్రహరీ తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో తెలుసుకొని వాటి పరిష్కారంపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలలో బాలురకు ఉన్న మరుగుదొడ్లు, మూత్రశాలలు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటిని అత్యవసరంగా మరమ్మత్తు చేయించాల్సిన అవసరం ఉందని వివరించారు. అలాగే తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ప్రతినెల సుమారు రూ.4 వేల వరకు ప్రైవేటుగా నీరు కొనుగోలు చేయాల్సి వస్తోందని తెలిపారు.గ్రామంలోని మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ నుంచి నేరుగా పాఠశాలకు తాగునీటి కనెక్షన్ కల్పిస్తే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో ఒక బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అదనపు సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు వినిపించిన సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శ్రద్ధగా విన్నారు. విద్యార్థుల అవసరాల విషయంలో ప్రభుత్వం రాజీపడదని స్పష్టం చేశారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి మిషన్ భగీరథ కనెక్షన్, బోర్‌వెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరుగుదొడ్ల మరమ్మత్తులు, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోని విద్యాసంస్థల అభివృద్ధికి ఐటీడీఏ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం తమ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలను పరిశీలించి, సాధ్యమైన మేరకు ఐటీడీఏ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు స్వయంగా పాఠశాలను సందర్శించి సమస్యలు తెలుసుకోవడం వల్ల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు ఇలాంటి పర్యటనలు మరింత అభివృద్ధికి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.విద్యార్థులతో మమేకమైన ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవో వారి చదువులు, భవిష్యత్ లక్ష్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులకు, గ్రామాని...

# ఎమ్మెల్యేను ఆహ్వానించిన యాట నాగరాజు



యాదాద్రి భువనగిరి జిల్లా .శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిమరియు శ్రీ బంగారం మైసమ్మ తల్లుల వారి పండుగను 08082026 (శనివారం) మరియు 09082026 (ఆదివారం) తేదీలలో ఘనంగా నిర్వహించనున్న సందర్భంగా, మహాలక్ష్మి రైతు బజార్ అధ్యక్షులు శ్రీ యాట నాగరాజు గారు, భువనగిరి నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి, పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవార్ల ఆశీర్వాదం పొందడంతో పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించి, పండుగ కార్యక్రమానికి హాజరుకానున్నట్లు సానుకూలంగా స్పందించారు.

# సూర్యాపేట జీజీహెచ్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**డ్యూటీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, జులై 25 :**

సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ మరియు రోగులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఐఏఎస్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శనివారం ఆయన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విధులకు ఆలస్యంగా వచ్చినా, డ్యూటీలో నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.9 నుంచి 4 గంటల దాకా అందుబాటులో ఉండాల్సిందేఆసుపత్రి సిబ్బంది పనివేళలపై కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధుల్లో ఉండాలి100 శాతం బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిఉదయం ఇన్ టైంలో పంచ్ చేయకపోయినా, సాయంత్రం ముందే వెళ్లిపోయినా అడ్మినిస్ట్రేటివ్ చర్యలు ఉంటాయిప్రతి ఒక్కరూ డ్రెస్ కోడ్ పాటించాలి, ఐడీ కార్డులు ధరించాలిఓపీలో సీనియర్లు డాక్టర్లు ఉండాలిఓపీ విభాగాల్లో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు క్లినికల్ అవర్స్‌లో విధిగా ఉండాలని సూచించారు. "జూనియర్ డాక్టర్లపైనే భారం వేయకుండా సీనియర్లు నేరుగా రోగులను పరీక్షించాలి" అని ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై స్పెషల్ ఫోకస్ప్రస్తుతం వర్షాకాలం కావడంతో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. మెడికల్ వార్డులను నిరంతరం పర్యవేక్షించాలిప్రతిరోజూ ఫీవర్ కేసులు, అడ్మిషన్లు, డిశ్చార్జ్ వివరాలు అప్‌డేట్ చేయాలిమందుల కొరత లేకుండా బఫర్ స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలిసీఎస్ఆర్ నిధులతో కొత్త ఎక్విప్‌మెంట్ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు, అత్యాధునిక శస్త్రచికిత్సల కోసం లాపరోస్కోపిక్ సెట్స్, అడ్వాన్స్డ్ లాపరోస్కోపీ టవర్స్ కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వీటిని కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులు లేదా కలెక్టరేట్ గ్రాంట్ల ద్వారా సమకూర్చనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు జనార్ధన్, అనిత, ఉపేందర్, యశ్వంత్, గీత, సంధ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ఏకలవ్య జయంతి వేడుకలు



**ఏకలవ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలి ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**

**తెల్కపల్లి, జులై 25 (వుదయం ప్రతినిధి)**

: నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏకలవ్య జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మండల కేంద్రంలోని సబ్ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్ మరియు సి.సి. పేవ్‌మెంట్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మరియు వ్యాపారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మార్కెట్‌లో ఆధునిక వసతులు కల్పించడం ద్వారా రైతులు, వ్యాపారులు మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో తమ కార్యకలాపాలు నిర్వహించుకునే అవకాశం ఉంటుందన్నారు. అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అనంతరం ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఏకలవ్య జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఏకలవ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏకలవ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గురుభక్తి, క్రమశిక్షణ, కృషికి ప్రతీక అయిన ఏకలవ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆదివాసి, గిరిజన సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, సర్పంచ్, ఉప సర్పంచ్, డైరెక్టర్లు, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఆదివాసి ఎరుకల సంఘం నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, రైతులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏకలవ్య ఆశయాలు నేటి యువతకు ఆదర్శం

**- ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి నివాళులు**

**నాగర్‌కర్నూల్, జులై 25 (వుదయం ప్రతినిధి) :**

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీపురం చౌరస్తాలో ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు ఏకలవ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏకలవ్య త్యాగం, గురుభక్తి, కృషి నేటి సమాజానికి ఆదర్శప్రాయమని అన్నారు. ఆదివాసి, గిరిజన సంఘాల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**రైతులకు ఆధునిక సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**

**నాగర్‌కర్నూల్, జులై 25 (వుదయం బ్యూరో) :**

జిల్లా కేంద్రంలోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో కవర్ షెడ్, సి.సి. పేవ్‌మెంట్, చైర్మన్ చాంబర్ మరియు సమావేశ మందిరం నిర్మాణ పనులకు గౌరవ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఆధునిక సౌకర్యాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్‌లో మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సౌకర్యవంతంగా విక్రయించే అవకాశం లభిస్తుందన్నారు. మార్కెట్‌కు వచ్చే రైతులు, వ్యాపారులు మరియు సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగయ్య, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు, స్థానిక కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి సహకారంతో గ్రామ అభివృద్ధి చేస్తా

**లింగంపల్లి గ్రామ సర్పంచ్ రాజు**

**చౌటకూర్ జులై 25 (వుదయం ప్రతినిధి)**

లింగంపల్లి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో దూసుకెళుతున్న గ్రామ అభివృద్ధి నిన్న NRSGS కింద 15 లక్షల సిసి రోడ్ వేయడం జరిగింది ఈరోజు. 4,5 కోట్ల రూపాయలతో మరో రోడ్డు మంజూరు జరిగి పనులు ప్రారంభించడం జరిగిం ఈరోజు లింగంపల్లి గ్రామంలో మంత్రి దామోదర్ హెచ్ఎండి నిధుల నుండి 4,5 కోట్ల నిధులు సిసి రోడ్డు & బీటీ రోడ్డు లింగంపల్లి నుండి వెండి కోల్ మూల వరకు దాదాపు 2 ,5 మీటర్ల డబుల్ రోడ్డు శాంక్షన్ ఇచ్చారు వారి ఆదేశాల మేరకు ఈరోజు పనులు ప్రారంభించడం జరిగినది పాల్గొన్నవారు గ్రామ సర్పంచ్ బి రాజు, ఏం మహేందర్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్స్ , వార్డు మెంబర్స్, బి లావణ్య, బి శారద, పంచాయతి సెక్రటరీ సూలామతి, అంగన్వాడీ టీచర్ మంజుల, మా గ్రామ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ,మరియు నాయకులు సుభాష్ రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవులు, మైపాల్ రెడ్డి ,వివిధ గ్రామాల సర్పంచులు, మల్లారెడ్డి, గణేష్, మల్లేశం, మహేష్ ఉప సర్పంచ్, మరియు గ్రామj పెద్దలు పెంటా గౌడ్, బి రమేష్, రవి గౌడ్, టి రాజు, నరసింహా గౌడ్, ఎన్ కృష్ణ, ఎం దుర్గయ్య, నరసింహారెడ్డి, టీ దుర్గయ్య, డి గోపాల్, అంజా గౌడ్, రాజు గౌడ్, మొదలగువారు పాల్గొనడం జరిగింది

# జానపద కళాకారుల గ్రామ కమిటీ ఎన్నిక



**అధ్యక్షులుగా సింగరాజుల అర్జున్ ఏకగ్రీవ ఎన్నిక అంతరించిపోతున్న కళలకు జీవం పోస్తామని హామీ**

**బిజినపల్లి, జులై 25 (వుదయం ప్రతినిధి) :**

తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల గ్రామ కమిటీని బిజినపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ కమిటీ అధ్యక్షులుగా సింగరాజుల అర్జున్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇతర పదవులకు గౌరవ అధ్యక్షులుగా రామన్ గౌడు, గౌరవ సలహాదారులుగా కావలి వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా కొమ్ము మద్దిలేటి, ప్రధాన కార్యదర్శిగా సంగి చెన్నకేశవులు, కోశాధికారిగా నటల ఆంజనేయులు, ప్రచార కార్యదర్శిగా అంజి, కావలి శ్రీకాంత్, బోనమోని కొండయ్య తదితరులు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ అధ్యక్షులు సింగరాజుల అర్జున్ మాట్లాడుతూ అంతరించిపోతున్న కళలకు జీవం పోసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో నాటక ప్రదర్శనలు, భజనలతో ముందుంటానని హామీ ఇచ్చారు.

# ప్రజాగ్రహానికి ఎవరైనా తల వంచాల్సిందే



**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమ ఫలితమే**

**కేంద్రం విద్యారంగ వైఫల్యాలను సరిదిద్దాలి**

**: మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి**

**నాగర్‌కర్నూల్, జులై 25 (వుదయం ప్రతినిధి) :**

కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం సంపూర్ణంగా విద్యార్థుల విజయమని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు.నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ విషయంలో కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ వైఫల్యం స్పష్టంగా ఉందని ఆయన విమర్శించారు. ఈ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, యువకులు, దాటిందన్నారు.వాంగ్ చుక్ దీక్ష విషయంలో, కోచింగ్ జనతాపార్టీ ఆందోళన విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన వైఖరి ఏమాత్రం సమంజసంగా లేదన్నారు. విద్యార్థుల మీద అమానుషంగా ప్రవర్తించడం ప్రతి భారతీయుడిని కదిలించిందని, అందుకే యావత్ దేశం మోడీ ప్రభుత్వం మీద తిరగబడే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాగ్రహాన్ని గ్రహించే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని, ఇదే రాజీనామా ఒక నెల రోజుల ముందు చేసి ఉంటే ప్రధాని మోడీ ప్రతిష్ట మరింత పెరిగేదని పేర్కొన్నారు. అనేక మంది రైతులు మరణించిన తర్వాత సాగు చట్టాలను రద్దు చేసినట్లే, అనేక మంది విద్యార్థులు నష్టపోయిన తర్వాత ధర్మేంద్రతో రాజీనామా చేయించడం మోడీ చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు అయ్యిందని విమర్శించారు.నీట్ లాంటి జాతీయ పరీక్షల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మరింత బాధ్యతగా కూడుకున్నదని అన్నారు. విద్యార్థులు చేస్తున్న ఉద్యమాన్ని రాజకీయ పార్టీలు హైజాక్ చేయడం వల్ల సమస్య పక్కదారి పడుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ నిలిచారని తెలిపారు.విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో ప్రభుత్వంలో ఉన్న వారు తామే అధికులమనే వైఖరిని ఇప్పటికైనా విడనాడాలని, హామీల అమలు విషయంతో పాటు అనేక విషయాల్లో వైఫల్యం చెందిన రాష్ట్ర ప్రభుత్వం కూడా తాజా రాజకీయ పరిణామాలతో అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి శనివారం నాడుఒక ప్రకటనలో తెలిపారు.

# జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో సోలార్ మోడల్ గ్రీన్ ఎనర్జీ అభివృద్ధి చేయాలి



**తూడుకుర్తి, కొండారెడ్డిపల్లి గ్రామాల్లో 100% సోలార్ విద్యుత్ లక్ష్యం**
**ఇంటికి, వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ విద్యుత్ అందించాలి**
**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**నాగర్‌కర్నూల్, జులై 25 (వుదయం బ్యూరో) :**

జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలను మోడల్ సోలార్ గ్రీన్ ఎనర్జీ గ్రామాలుగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. సోలార్ ఇంధన వినియోగాన్ని గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రోత్సహించాలని, స్వయం సమృద్ధి కలిగిన గ్రీన్ ఎనర్జీ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో గ్రీన్ ఎనర్జీ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తూడుకుర్తి గ్రామం, బల్మూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న పనులపై అధికారులతో ఆరా తీశారు.ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రతి ఇంటికి సౌర విద్యుత్ అందించడంతో పాటు, వ్యవసాయ రంగంలో వినియోగిస్తున్న పంపుసెట్లను దశలవారీగా సోలార్ విద్యుత్‌తో అనుసంధానం చేసేలా కృషి చేయాలని సూచించారు. రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం ద్వారా రైతులపై విద్యుత్ భారం తగ్గడమే కాకుండా, నిరంతర విద్యుత్ సరఫరాకు అవకాశం ఏర్పడుతుందన్నారు. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో ఇప్పటికే విజయవంతంగా అమలవుతున్న సోలార్ విద్యుత్ నమూనాను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆ గ్రామంలో ప్రతి ఇంటికి, 7.5 హెచ్‌పీ సామర్థ్యం గల వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్ సరఫరా కొనసాగుతోందని, అదే తరహాలో తూడుకుర్తి, కొండారెడ్డిపల్లి గ్రామాల్లో కూడా పూర్తి స్థాయిలో సోలార్ వ్యవస్థను అమలు చేయాలని తెలిపారు.ఎంపిక చేసిన గ్రామాల్లో గృహ జ్యోతి కనెక్షన్లు, విద్యుత్ వినియోగం, వ్యవసాయ పంపుసెట్ల సంఖ్య, హార్స్‌పవర్ సామర్థ్యం వివరాలను సేకరించి, వాటిని సోలార్ ఎనర్జీగా మార్చేందుకు రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల వారీ వివరాలు: తూడుకుర్తి: 2 కెడబ్ల్యూ ఆర్‌టీఎస్ ప్లాంట్లు ఏర్పాటు. 907 గృహ జ్యోతి కనెక్షన్లు ఉండగా 639 ఇండ్లను గుర్తించారు. 78 ఇండ్లకు సోలార్ కనెక్షన్లు అందించారు. 633 పంపుసెట్లు ఉండగా 98 వ్యవసాయ మోటార్లకు సోలార్ కనెక్షన్లు ఇచ్చారు. కొండారెడ్డిపల్లి: 2 కెడబ్ల్యూ ఆర్‌టీఎస్ ప్లాంట్ ఏర్పాటు. 114 గృహ జ్యోతి కనెక్షన్లు ఉండగా 101 ఇండ్లలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు పూర్తయ్యాయి.ఈ సమావేశంలో తెలంగాణ ఎస్.పి.డి. సి.ఎల్ డీఈ మోహన్ రెడ్డి, డీఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

**బోడబండ తాండా స్కూల్ పునర్జీవం - ఎల్లూరు ప్రైవేట్ స్కూల్ పై తనిఖీ**
**డీఈవో రమేష్ కుమార్ ఆకస్మిక పరిశీలన**

**కొల్లాపూర్, జులై 25 (వుదయం ప్రతినిధి) :**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ అన్నారు. శనివారం కొల్లాపూర్ మండలం బోడబండ తాండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డీఈవో తరగతి గదులు, విద్యార్థుల అభ్యాస సామర్థ్యం, ఉపాధ్యాయుల బోధన, హాజరు, పాఠ్యాంశాల బోధనను పరిశీలించారు. విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై పట్టు పెంపొందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆంగ్ల మాధ్యమంలో సమర్థవంతంగా బోధన సాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గత ఐదేళ్లుగా విద్యార్థుల కొరతతో మూతపడే స్థితికి చేరిన ఈ పాఠశాలలో గతంలో కేవలం 2 మంది మాత్రమే ఉండేవారని, ఈ ఏడాది ప్రారంభంలో ఒక్కరు కూడా నమోదు కాకపోవడంతో మూసివేత పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అయితే గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయుల సంయుక్త కృషితో ప్రస్తుతం 40 మంది విద్యార్థులు చేరారని, ఇది ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమాజ భాగస్వామ్యం



అవసరమని, బోడబండ తాండా గ్రామస్తుల చొరవ ఇతర గ్రామాలకు ఆదర్శమని ప్రశంసించారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు, నోట్‌బుక్స్, మధ్యాహ్న భోజనం వంటి అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందుతోందని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.గ్రామస్తులు, మాజీ జడ్పీటీసీ హనుమంతు నాయక్ ప్రీప్రైమరీ తరగతులు ప్రారంభించాలని, విద్యార్థుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో మరో ఉపాధ్యాయుడిని నియమించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దానిని స్వీకరించిన డీఈవో నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రజావాణిలో అందిన ఫిర్యాదు మేరకు ఎల్లూరు గ్రామంలోని అక్షర ప్రైవేట్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల నమోదు, ఉపాధ్యాయుల అర్హతలు, హాజరు, తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. మండల విద్యాధికారితో ఫోన్‌లో మాట్లాడి మరోసారి పూర్తి స్థాయి తనిఖీ చేసి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏ విద్యాసంస్థ పనిచేసినా ఉపేక్షించబోమని, విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడబోమని స్పష్టం చేశారు.డీఈవో వెంట జిల్లా టెస్ట్‌బుక్ మేనేజర్ నరసింహ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ స్వామి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉన్నారు.

# ధర్నాల నుంచి దాడుల దాకా..

**ఎటు వెళ్తోంది వికారాబాద్ రాజకీయం?**
**కాంగ్రెస్–బీజేపీ మధ్య ముదురుతున్న పోరు..**
**ఎన్టీఆర్ చౌరస్తాలో బాహాబాహీతో బహిర్గతమైన విభేదాలు**

**వికారాబాద్ జులై 25 (వుదయం బ్యూరో)**

ఒకప్పుడు రాజకీయ విమర్శలు.. ఆ తర్వాత ధర్నాలు, ఆందోళనలు.. ఇప్పుడు నేరుగా రోడ్డుపై బాహాబాహీ! వికారాబాద్‌లో కాంగ్రెస్-బీజేపీ మధ్య పెరుగుతున్న రాజకీయ వైరం ఇక మాటల యుద్ధం దాటి ఘర్షణల స్థాయికి చేరిందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనానికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించడం.. దాన్ని బీజేపీ నాయకులు అడ్డుకోవడంతో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద చోటుచేసుకున్న పరిణామాలు ఒక్కసారిగా రాజకీయ వేడిని తారస్థాయికి తీసుకెళ్లాయి. ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, పరస్పర దూషణలు, సవాళ్లతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితి చేయిదాటే అవకాశం కనిపించడంతో పోలీసులు రంగంలోకి దిగి ఇరుపార్టీల నాయకులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.ఇది ఒక్కరోజు జరిగిన సంఘటనగా మాత్రమే చూడాలా? లేక వికారాబాద్‌లో ముదురుతున్న రాజకీయ పోరుకు ఇది మరో సంకేతమా? అన్న చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో మొదలైంది.మాటల యుద్ధం.. రోడ్డుపైకి వచ్చిందా?వికారాబాద్ రాజకీయాల్లో కాంగ్రెస్-బీజేపీ మధ్య పోటీ కొత్తది కాదు. అయితే ఇటీవలి కాలంలో ఇరుపార్టీల మధ్య ఆరోపణలు-ప్రత్యారోపణలు, నిరసనలు, ప్రతినిరసనలు పెరుగుతున్నాయి.మార్చి నెలలోనూ వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగినట్లు వార్తలు వెలువడ్డాయి. అభివృద్ధి పనులు, భూసేకరణ, అరెస్టుల అంశాల నేపథ్యంలో మాటల యుద్ధం భౌతిక ఘర్షణకు దారితీసినట్లు అప్పటి నివేదిక పేర్కొంది.తాజాగా మోదీ దిష్టిబొమ్మ దహనం అంశం మరోసారి రెండు పార్టీలను ఎదురెదురుగా నిలిపింది.అధికార పార్టీ వర్సెస్ బిజెపి బలప్రదర్శనకు వేదికగా వికారాబాద్?ప్రస్తుతం వికారాబాద్ రాజకీయ సమీకరణాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉండగా, బీజేపీ పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. వికారాబాద్ నియోజకవర్గానికి గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు; ఆయన తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా కూడా ఉన్నారు.ఇదే సమయంలో పట్టణ రాజకీయాల్లోనూ కాంగ్రెస్ ప్రభావాన్ని విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 2026 మున్సిపల్ ఎన్నికల అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కుమార్తె గడ్డం అనన్య వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ తన రాజకీయ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తుండగా.. బీజేపీ అధికార పార్టీకి ప్రత్యామ్నాయ శక్తిగా తన ఉనికిని బలపర్చుకునే ప్రయత్నం చేస్తోందన్నది రాజకీయ పరిశీలకుల అభిప్రాయం.ఇదే పోటీ ఇప్పుడు రోడ్లపై నిరసనలకు.. నిరసనలు ఘర్షణలకు దారితీస్తున్నాయా? అన్నదే కీలక ప్రశ్న.ఎన్టీఆర్ చౌరస్తా ఘటన.. ముందున్న రాజకీయ తుఫానుకు సంకేతమా?తాజా ఘర్షణలో ఇరువర్గాల నాయకులు పరస్పరం సవాళ్లు విసురుకోవడం, తీవ్ర పదజాలంతో వాగ్వాదానికి దిగడం రాజకీయ పోరులో కొత్త దశను సూచిస్తోందని స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సాధారణంగా ఒక పార్టీ నిరసన చేపడితే మరో పార్టీ దానికి కౌంటర్ నిరసన చేయడం రాజకీయాల్లో సహజమే. కానీ కౌంటర్ నిరసన



కాస్తా ప్రత్యక్ష ఘర్షణగా మారితే మాత్రం పరిస్థితి మరింత సున్నితంగా మారుతుంది.ఒక ఘటనకు మరో ఘటనతో సమాధానం చెప్పే పరిస్థితి ఏర్పడితే..ఒక దిష్టిబొమ్మ దహనానికి మరో దిష్టిబొమ్మ దహనం..ఒక ధర్నాకు మరో ధర్నా..ఒక ఆరోపణకు మరో ఆరోపణ..చివరికి ఒక ఘర్షణకు మరో ఘర్షణ అనే పరిస్థితి రావచ్చు. అదే జరిగితే వికారాబాద్‌లో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కే ప్రమాదం ఉంది.రాబోయే రోజుల్లో ఏం జరగొచ్చు?1. కౌంటర్ పాలిటిక్స్ మరింత పెరిగే అవకాశంతాజా ఘటన తర్వాత ఇరుపార్టీలు ఒకరిపై ఒకరు రాజకీయంగా పైచేయి సాధించేందుకు ప్రయత్నించే అవకాశం ఉంది. ఒక పార్టీ నిరసనకు దిగితే మరో పార్టీ కూడా వెంటనే కౌంటర్ కార్యక్రమానికి దిగే పరిస్థితి ఏర్పడవచ్చు.1. చిన్న ఘటన పెద్ద వివాదంగా మారే ప్రమాదంఇప్పటికే ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత కనిపిస్తున్న నేపథ్యంలో చిన్న మాట, చిన్న తోపులాట కూడా పెద్ద రాజకీయ వివాదానికి దారితీసే అవకాశం ఉంది.క్కడే పోలీసుల పాత్ర కీలకం.నిరసన కార్యక్రమాలకు అనుమతులు, ఇరువర్గాలను వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహించడం, సున్నిత ప్రాంతాల్లో ముందస్తు బందోబస్తు వంటి చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత క్లిష్టమయ్యే అవకాశం ఉంది.1. సోషల్ మీడియా మరో యుద్ధభూమిగా మారొచ్చురోడ్డుపై జరిగిన ఘర్షణ తర్వాత సోషల్ మీడియాలో వీడియోలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు వైరల్ కావడం ద్వారా రాజకీయ వేడి మరింత పెరిగే అవకాశం ఉంది.ఒక పార్టీ తమ వాదనను బలపరిచే వీడియోను ప్రచారం చేస్తే.. మరో పార్టీ మరో కోణాన్ని ముందుకు తెచ్చే అవకాశం ఉంది.దీంతో వాస్తవ ఘటన కంటే రాజకీయ నారేటివ్ పోరు మరింత తీవ్రం కావచ్చు.1. అసలు సమస్యలు పక్కకు వెళ్లే ప్రమాదంవికారాబాద్‌కు అవసరమైన అభివృద్ధి, రోడ్లు, తాగునీరు, వైద్యం, ఉపాధి, మౌలిక వసతులు వంటి అంశాలపై రాజకీయ చర్చ జరగాల్సిన సమయంలో.. పార్టీలు ఒకరిపై ఒకరు దాడులు, ప్రతిదాడులతో సమయం గడిపితే ప్రజా సమస్యలు వెనుకబడే ప్రమాదం ఉంది.ఇదే సమయంలో వికారాబాద్ అభివృద్ధి పనులపై అధికార పక్షం దృష్టి పెడుతోందని, నిధులు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పలు సందర్భాల్లో పేర్కొన్నారు.కాంగ్రెస్‌కు పరీక్ష.. బీజేపీకి అవకాశం?తాజా పరిణామాలు కాంగ్రెస్‌కు ఒక రాజకీయ పరీక్షగా మారవచ్చు. అధికారంలో ఉన్న పార్టీగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులపై సంయమనం పాటించాలన్న బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ప్రతిపక్షం నుంచి వచ్చే విమర్శలకు రాజకీయంగా సమాధానం ఇవ్వడం ఒక ఎత్తయితే.. ఘర్షణలకు దారితీయకుండా పార్టీ శ్రేణులను నియంత్రించడం మరో కీలక అంశం. మరోవైపు బీజేపీకి ఈ పరిణామాలు అధికార కాంగ్రెస్‌పై దాడి చేయడానికి రాజకీయ అవకాశాన్ని కల్పించవచ్చు.“అధికార పార్టీని ప్రశ్నిస్తున్నాం” అనే నినాదంతో బీజేపీ మరింత దూకుడుగా ముందుకు వెళ్లే అవకాశం ఉంది.అయితే బీజేపీ కూడా నిరసనల పేరుతో ఘర్షణలకు దారి తీసే పరిస్థితిని నివారించాల్సిన అవసరం ఉంటుంది. వికారాబాద్ రాజకీయాల్లో కొత్త పోటీకి తెర?ఇప్పటివరకు కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటీ ఎంపీ ఎన్నికల సమయాల్లో లేదా నిర్దిష్ట రాజకీయ అంశాలపై ఎక్కువగా కనిపించేది. కానీ ఇప్పుడు రోజువారీ రాజకీయ కార్యక్రమాల స్థాయిలోనే ఇరుపార్టీలు ఎదురెదురవుతున్న పరిస్థితి ఏర్పడితే.. వికారాబాద్ రాజకీయాల్లో కొత్తపోటీకి తెరలేచినట్లే.రాజకీయ ఆధిపత్యం కోసం ఇరుపార్టీలు చేసే ప్రయత్నాలు రాబోయే రోజుల్లో మరింత స్పష్టంగా కనిపించే అవకాశం ఉంది. అయితే ఈ పోటీలో ఎవరు పైచేయి సాధిస్తారనేది కేవలం నినాదాలు, దిష్టిబొమ్మల దహనాలు, ధర్నాలు, ఘర్షణలతో తేలదు.ప్రజలు ఎవరి వైపు నిలుస్తారన్నదే అసలు తీర్పు.చివరికి ప్రజల తీర్పే కీలకం!వికారాబాద్‌లో కాంగ్రెస్-బీజేపీ మధ్య రాజకీయ పోరు ఎంత తీవ్రంగా మారినా.. ప్రజలకు కావాల్సింది మాత్రం ఘర్షణలు కాదు. వారికి కావాల్సింది అభివృద్ధి.వారికి కావాల్సింది మెరుగైన వైద్యం.వారికి కావాల్సింది మంచి రోడ్లు, తాగునీరు, ఉపాధి, మౌలిక వసతులు.అందుకే రానున్న రోజుల్లో ఇరుపార్టీలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటాయా? లేక ప్రజా సమస్యలపై పోటీ పడతాయా? అన్నదే అసలు ప్రశ్న.ఎన్టీఆర్ చౌరస్తాలో జరిగిన ఘర్షణతో ప్రస్తుతానికి రాజకీయ వేడి చల్లారలేదు.. మరింత పెరిగే సూచనలే కనిపిస్తున్నాయి.*ధర్నాల నుంచి దాడుల దాకా వచ్చిన వికారాబాద్ రాజకీయం..ఇక అభివృద్ధి రాజకీయాల వైపు మళ్లుతుందా?లేక ఘర్షణల రాజకీయమే కొనసాగుతుందా? * * రానున్న రోజుల్లోనే తేలనుంది!

# తొలి ఏకాదశి నాడు శ్రీశనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు



**శనిగ్రహ దోష నివారణకు భక్తుల ప్రత్యేక పూజలు**
**నంది వడ్డేమాన్ శ్రీశనేశ్వర ఆలయంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య అభిషేకాలు**

**బిజినపల్లి, జులై 25 (వుదయం ప్రతినిధి)**

: శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం శుద్ధ ఏకాదశి "తొలి ఏకాదశి" సందర్భంగా శనివారం బిజినపల్లి మండలం నంది వడ్డేమాన్ గ్రామంలోని శ్రీశనేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.శని గ్రహదోష నివారణ కోసం శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి భక్తులు తిలతైల అభిషేకాలు వేద మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన భక్తులకు అత్యధిక సంతృప్తి కలిగి విశేష ఫలితం లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు జన్మ రీత్యా, గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు శక్తిమేరకు స్వామివారిని పూజించాలని సూచించారు.ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులు రుద్రాభిషేక పూజలు, అర్చనలు, దీపారాధన నిర్వహించారు. నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చన పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ, కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు శాంతి కుమార్, ఉమామహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ సమన్వయకర్తగా డా. వర్కాల శ్రీనివాసులు



**2026-27 ప్రవేశాలు ప్రారంభం - బి.ఏ., బి.కాం., బి.ఎస్‌సి. దరఖాస్తులు ఆహ్వానం**
**ఉద్యోగులు, గృహిణులు, డ్రాపౌట్స్ కు సువర్ణావకా**

**శంబిజినపల్లి, జులై 25 (వుదయం ప్రతినిధి) :**

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాలకు నూతనంగా మంజూరైన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ కు సమన్వయకర్తగా డా. వర్కాల శ్రీనివాసులు నియమితులయ్యారు.ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోందని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా స్టడీ సెంటర్ సమన్వయకర్త డా. వర్కాల శ్రీనివాసులు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా అందిస్తున్న దూరవిద్యా విధానం ఉద్యోగులు, గృహిణులు, వ్యాపారులు, మధ్యలో చదువు నిలిపివేసిన వారు, వివిధ కారణాలతో రెగ్యులర్ విద్యను కొనసాగించలేకపోయిన వారు, ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే ప్రతి ఒక్కరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.2026-27 విద్యా సంవత్సరానికి బి.ఏ., బి.కాం., బి.ఎస్‌సి. డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని, విద్యార్థులు తమ విద్యార్హతలకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకుని భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవచ్చని పేర్కొన్నారు.

ఓపెన్ యూనివర్సిటీ విద్యా విధానం ద్వారా ఉద్యోగం చేస్తూనే ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లభిస్తుందని తెలిపారు. స్వయం అధ్యయనంతో పాటు అకడమిక్ కౌన్సెలింగ్, స్టడీ మెటీరియల్, పరీక్షల నిర్వహణ వంటి అన్ని సౌకర్యాలు యూనివర్సిటీ ద్వారా అందుబాటులో ఉంటాయని వివరించారు.అభ్యర్థులు ప్రవేశాలకు అవసరమైన అర్హతలు, దరఖాస్తు విధానం, కోర్సుల ఎంపిక, ఫీజుల వివరాలు, ప్రవేశాల గడువు తదితర అంశాలపై పూర్తి సమాచారం కోసం స్టడీ సెంటర్‌ను నేరుగా సంప్రదించాలని కోరారు.ఉన్నత విద్యకు వయోపరిమితి అడ్డంకి కాదని, చదువుపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ విద్యా లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు మరియు చదువును మధ్యలో నిలిపివేసిన యువత అధిక సంఖ్యలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# దుద్యాల సర్వేశ్వర ఆశ్రమంలో ఆధ్యాత్మిక శోభ

**వట్‌పల్లి, జూలై 25 (వుదయం ప్రతినిధి)**

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వట్‌పల్లి మండలం దుద్యాల గ్రామంలోని సర్వేశ్వర ఆశ్రమంలో శనివారం ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆశ్రమానికి చేరుకుని ఉపవాస దీక్షలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు విజయ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. అనంతరం ఆశ్రమ మఠాధిపతి శ్రీహరి అంబిక శివయోగి మహాస్వామి భక్తులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని కుటుంబాల ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆశ్రమ ప్రాంగణం రోజంతా భక్తులతో కిక్కిరిసి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# ప్రపంచానికి సంస్కృతి, సంప్రదాయాల దారి చూపిన ఘనత యాగాలది.





**- మంత్రి జూపల్లి కృష్ణారావు.**

**కల్వకుర్తి జులై 25 (వుదయం ప్రతినిధి):**

ప్రపంచానికి సంస్కృతి సంప్రదాయాలు, ఆధ్యాత్మిక దారి చూపిన ఘనత భారత దేశంలో జరిగే యజ్ఞాలు, యాగాలది అని రాష్ట్ర సాంస్కృతిక శాఖ, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పట్టణములోని బిఎస్ఎన్ఎల్ మైదానంలో నిర్వహిస్తున్న 91వ విశ్వశాంతి మహాయాగంలో భాగంగా చేస్తున్న హోమం కార్యక్రమంలో ఆయన శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగశాల ప్రదక్షణ నిర్వహించారు. యాగశాలలో మహా శివునికి అభిషేకం హారతి మంత్రి ఇచ్చారు. అనంతరం శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆశీస్సులు అందుకున్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి మహాశివుని అభిషేకం చేశారు.అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు. యజ్ఞం, యాగాల లక్ష్యం లోక కళ్యాణం కోసమన్నారు. మన సంప్రదాయంలో సర్వే జన సుఖినోభవంతు అంటూ దీవిస్తారని ఇలాంటి గొప్ప విషయం అందరూ సమానం అందరూ బాగుండాలని కోరుకోవడం మన సంప్రదాయం లో భాగమన్నారు. నేటి శాస్త్ర సాంకేతిక తో పాటు పూర్వికులు మనకు ఇచ్చిన ధర్మం, శాంతి, సేవా భావం గొప్ప వరం యజ్ఞ యాగాలు అన్నారు. ఈ యాగ లక్ష్యం నెరవేరడానికి ప్రజలంతా ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. యజ్ఞలు యాగాల అనంతరం బయటికి వచ్చి తమ ఆలోచనను మార్చుకుంటే ఫలితం ఉండదు అన్నారు. పాత పద్ధతిలో వ్యవహరిస్తే ఫలితం శూన్యమని ఆయన అన్నారు. నేటి సమాజంలో జరుగుతున్న దుర్ఘటనలు, సామాజిక రుగ్మతలు తొలగాలంటే సమాజం ధర్మ మార్గంలో నడవాలంటే యజ్ఞ యాగాల వల్ల మనిషిలోని ఆలోచన విధానాన్ని మార్చుకున్నప్పుడే సాధ్యమన్నారు. లోక కళ్యాణం కోసం మనుషులు మారినప్పుడే మంచి ఫలితాలు సాధ్యం అవుతాయని చెప్పారు. యాగాల ఫలితం ప్రపంచ మానవాళికి అందాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకాంక్షించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ సమాజ హితం, మానవాళి శ్రేయస్సు, వర్షాలు సమృద్ధిగా కురవాలని చేస్తున్న యాగం అందరికీ మేలు చేయాలన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు తల్లోజు ఆచారి మాట్లాడుతూ పిల్లలకు సాంప్రదాయాలను అలవాటు చేయాలని, వారు ఎవరితో ఉంటున్నారు ఏం చేస్తున్నారని ఒక కన్ను ఉంచి ఇలాంటి దైవ కార్యక్రమంలో వారిని భాగస్వాములు చేసి మన దేశ గొప్పతనం చిన్నతనం నుండే వారికి అలవాటు చేయాలని కోరారు. ఏకాదశి కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో వేకువజామునుండే యాగశాలకు తరలివచ్చారు. సుదర్శన సహిత శ్రీ లక్ష్మీనారాయణ హోమాలను రమా సహిత లా సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, ఆనంద్ కుమార్ కాయత విజయకుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు,కాంగ్రెస్, బిజెపి నాయకులతోపాటు, జూలూరు రమేష్ బాబు, యాగ కమిటీ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

# శాఖాంబరి దేవి రూపంలో శ్రీ రేణుక ఎల్లమ్మ



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండలం ఆషాఢ మాసం తొలి ఏకాదశి సందర్భంగా రాంపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి శాఖాంబరి రూపంలో అలంకారం చేయడం జరిగింది. ఆషాడ మాసంలో ప్రజలు పొలాల పనులను నీటిలో ఎక్కువగా చేస్తారు. కాబట్టి వారికి ఎలాంటి అనారోగ్య సమస్యలు ఎదురుకావద్దని వర్షాలు బాగా కురవాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు, సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# తొలి ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం..

**ఆలయానికి 50వేల విరాళం అందజేత..**

**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో స్వయంభువుగా వెలిసిన శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకోవడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వెంకట రామ్మోహన్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత రుద్రాభిషేకం, బిల్వార్చన, సామూహిక అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

అలాగే కోనాపూర్ గ్రామానికి చెందిన బండి శ్రీనివాస్ గౌడ్ ఆలయంలో శని దేవుని విగ్రహం కోసం 50 వేల విరాళాన్ని అందించారు. వారికి వారి కుటుంబ సభ్యులకు స్వామి వారి అనుగ్రహం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం, ఆలయ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ రహిత కళాశాలలే లక్ష్యం




**జూనియర్లతో స్నేహంగా మెలగాలి**
**గీతాంజలి జూనియర్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం**

**నాగర్ కర్నూల్, జులై 25 (వుదయం ప్రతినిధి) :**

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ గారి ఆదేశాల మేరకు ఉయ్యాలవాడలోని గీతాంజలి జూనియర్ కళాశాలలో శనివారం యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీ శ్రీరామ్ ఆర్య హాజరై మాట్లాడారు. ర్యాగింగ్ అనేది కొత్తగా విద్యా సంస్థలలో చేరిన విద్యార్థులపై సీనియర్ విద్యార్థులు అసభ్యంగా ప్రవర్తించడం, హింసించడం రూపంలో కనిపిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి తోటి విద్యార్థులతో, జూనియర్ విద్యార్థులతో స్నేహంగా మెలగాలని సూచించారు. అప్పుడే ర్యాగింగ్ కు స్వస్తి పలికి స్నేహ భావంతో ఉంటామని అన్నారు.ర్యాగింగ్ కు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇతరులతో స్నేహంగా ఉండి ర్యాగింగ్ రహిత సమాజాన్ని నెలకొల్పాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విబిజిరామ్ పథకంపై కల్వకుంలో గ్రామసభ..



మెదక్ జిల్లా వుదయం నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో విబిజిరామ్ జి పథకంలో భాగంగా తెలంగాణ జల సిరి కార్యక్రమంలో భాగంగా APO శ్రీనివాస్ అధ్యక్షతన, మహిళా సంఘం సభ్యుల సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, పంట పొలాల్లో పంట కుంట (ఫామ్ పాండ్ ) , ఊరికి ఊట కుంట, సామాజిక ఇంకుడు గుంత ( కమ్యూనిటీ సోక్ పిట్ ), బోర్ వెల్ రీచార్జ్ తదితర పనులపై అవగాహన కల్పించి ఇట్టి పనులు చేపట్టడం వలన భూగర్భ జలాలు పెరుగుతాయని అలాగే కూలీలకు ఉపాధి లభిస్తుందని తద్వారా ఎల్ నినో వాతావరణ మార్పులను కూడా తట్టు కోవచ్చని తెలియజేయడం జరిగింది.
ఆసక్తి ఉన్న వారు తమ పట్టా పాస్ బుక్ జిరాక్స్ , ఉపాధి హామీ పని బుక్ జిరాక్స్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో సమర్పించగలరు.
అనంతరం తెలంగాణ జలసిరి పోస్టరను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలోగ్రామ ఉపసర్పంచ్ శామల శివరాములు,వార్డు సభ్యులు మహిపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ బాలరాజ్ , మహిళా గ్రూపుల సంఘం సీసీ రవీందర్, VOAలు సునీత ,సుజాత, SHG మహిళలు , ఆశా వర్కర్లు పావని,పద్మ,లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోతారంలో టెంట్ హౌస్ దుకాణాన్ని ప్రారంభించిన సర్పంచ్ పుట్ట వినోద మహేందర్....



**వుదయం న్యూస్ శివ్వంపేట జులై 25....**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం పోతారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ గణపతి టెంట్ హౌస్ దుకాణాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ పుట్ట వినోద మహేందర్,శనివారం నాడు పూజ లు నిర్వహించి ప్రారంభించడం జరిగింది.. ఈ సందర్భంగా సర్పంచ్ పుట్టవినోదా మ హేం ద ర్ , మా ట్లా డు తూ . శుభకార్యాలతో పాటు వివిధ కార్యక్రమాల కోసం టెంట్ హౌస్ దుకాణాలకు వచ్చే వినియోగదారులకు సరసమైన ధరలకు సామాగ్రిని అందజేసి వినియోగదారులకు సంతృప్తిని కలిగించేలా సహకరించాలని వారు సూచించారు. ప్రతి కార్యక్రమానికి టెంట్ హౌస్ దుకాణం తప్పకుండా అవసరం ఉంటుందని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని టెంట్ దుకాణాల యజమానులు వినియోగదారులకు సేవలు అందించాలని వివరించారు. పోతారం గ్రామంలో టెంట్ హౌస్ దుకాణం ప్రారంభించడం శుభ పరిణామమని సర్పంచ్ పుట్ట వినోద మ హేం ద ర్ , అ భి ప్రా య ప డ్డా రు . దుకాణం యాజమాని మహేష్, కు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంద యాదగిరి, మాజీ వార్డు సభ్యులు వడ్ల ఆంజనేయులు,స్థానికులు పుట్ట కుమార్, పుట్ట నవీన్, చెలిమెల హేమంత్ గౌడ్, రాజ్యం మల్లేష్ యాదవ్,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆరోళ్ల శ్రీకాంత్,చెలిమిల రాకేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అక్క తో బాలికలకు మహిళలకు అండగా నిలుస్తుందని



**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అన్నారు**

**(వుదయం ) పెద్ద శంకరంపేట ప్రతినిధి జులై 25.**

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 'పోలీస్ అక్క' కార్యక్రమాన్ని ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థినులు ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా 'పోలీస్ అక్క'ను సంప్రదించాలని సూచించారు. మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. విద్యార్థినుల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి 'పోలీస్ అక్క'లు కృషి చేస్తారని తెలిపారు. మహిళల భద్రత, సైబర్ నేరాలు, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేట పోలీస్‌స్టేషన్ పరిధికి 'పోలీస్ అక్క'గా గౌతమి, కానిస్టేబుల్‌ను నియమించారు. విద్యార్థినులకు 'పోలీస్ అక్క' ఫోన్ నంబర్ ను అందించారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీస్ అక్కకు చెప్పేందుకు ఎలాంటి భయం, సందేహం అవసరం లేదని ఎస్పీ తెలిపారు. సమస్యలను నేరుగా పోలీస్ అక్కను కలిసి లేదా ఫోన్ ద్వారా తెలియజేయాలని సూచించారు. విద్యార్థినుల సమస్యలను గోప్యంగా తెలుసుకుని, అవసరమైన సహాయం అందించడంతో పాటు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, బ్యాంకు సమాచారం పంచుకోవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112, షీ టీమ్స్‌ను ఆశ్రయించాలని, సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.
'పోలీస్ అక్క' కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తూ వారితో స్నేహపూర్వకంగా మమేకమవుతారని ఎస్పీ తెలిపారు. వారి సమస్యలు, భవిష్యత్తు లక్ష్యాలను తెలుసుకుని అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తారని పేర్కొన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందేలా ప్రోత్సహిస్తారని చెప్పారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఎస్పీ సూచించారు. ఎలాంటి సమస్య ఎదురైనా దాచిపెట్టకుండా 'పోలీస్ అక్క'కు తెలియజేయాలని చెప్పారు. విద్యార్థినుల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు రేణుక, సందీప్‌రెడ్డి, ఎస్‌ఐలు శంకర్, ప్రవీణ్‌రెడ్డి, పోచయ్య, 'పోలీస్ అక్క' గౌతమి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ముగిసిన మండల స్థాయి వృత్యంతర శిక్షణ కార్యక్రమం




**నారాయణపేట జూలై 25(వుదయం ప్రతినిధి)**

ప్రభుత్వ పాఠశాలల్లో బోధనలో నాణ్యతను విద్యార్థుల్లో ప్రమాణాలను పెంచుట కొరకు ఉద్దేశించిన మూడు రోజుల వృత్యంతర శిక్షణా కార్యక్రమం నారాయణపేట మండలం కేజీబీవీ పాఠశాల లో ముగిసింది.తెలుగు, ఆంగ్లము, గణిత విషయాలలో తరగతి గదిలో బోధనను మెరుగుపరుచుకొనుటకు, చదువులో వెనకబడిన విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంచుట కొరకు మండల స్థాయి ప్రత్యేక వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏఐని ఉపయోగించి ఏ ఎక్స్ ఎల్ కార్యక్రమం అమలు గురించి, చదువులో వెనకబడిన విద్యార్థులను మెరుగుపరచుటకు ప్రతిరోజు ఒక గంట రెమిడీయేషన్ పీరియడ్ నిర్వహించడం గురించి, ప్రాథమిక దశలో మౌలిక భాష ,గణిత సామర్థ్యాలను పెంపొందించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి,కోర్స్ డైరెక్టర్ బాలాజీ పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యాసంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఒక లక్ష మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా తమ వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలని, బోధనలో నాణ్యతను పెంచుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ను జిల్లా రిసోర్సు పర్సన్ లు భీమప్ప, విశ్వనాథ్ రెడ్డి , మండల రిసోర్స్ పర్సన్లు సత్యనారాయణ, రఘువీర్, బాలకృష్ణ ,సాయిలు, ఐశ్వర్య,చిన్న నరసింహులు, లాలప్ప,శంకర్ సింగ్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. జిల్లాస్థాయి తెలుగు మరియు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ఉపాధ్యాయ శిక్షణ ముగింపు 95 మంది ఎఫ్ లు హెచ్ ఎం లు ఉపాధ్యాయులు మరియు 68 మంది తెలుగు ఉపాధ్యాయులు మొత్తం 163 మంది పాల్గొని శిక్షణ ముగింపు జరగడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి తెలుగు సబ్జెక్టుకు సంబంధించిన డీఆర్పీలు టి శ్రీనివాస్ ఎల్ వీరేందర్ గౌడ్ జి భాస్కర్ సోమనాథ్ మరియు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం డి ఆర్ పి లు దండు శేఖర్ తిమ్మన్న వేణుగోపాల్ వెంకటేష్ పాల్గొన్నారు

# భ్రూణ పరీక్షలు చేస్తే జైలుకే!



**స్కానింగ్ సెంటర్లకు డీఎంహెచ్‌వో భయంకర 'షాక్'**
**నిబంధనలు దాటితే కఠిన చర్యలు..**
**గద్వాలలో ప్రైవేట్ ఆసుపత్రులపై మెరుపు దాడులు**

**గద్వాల జూలై 03 (వుదయం బ్యూరో)**

కడుపులో పెరుగుతున్నది ఆడ బిడ్డో, మగబిడ్డోచెప్పేందుకుప్రయత్నించినా.. ఆ పరీక్షలకు సహకరించినా ఇక కటకటాల పాలవ్వడం ఖాయమని జోగులాంబ గద్వాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ సంధ్యకిరణ్మయి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్లు, వైద్యుల పట్ల ఎలాంటి జాలి దయ చూపేది లేదని, వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై డీఎంహెచ్‌వో బృందం ఒక్కసారిగా మెరుపు దాడులు నిర్వహిం చింది. ఉన్నపళంగా నిర్వహించిన ఈ తనిఖీలతో ప్రైవేట్ యాజమాన్యాలు, వైద్యుల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లో 'క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్' అనుమతులు, అగ్నిమాపక భద్రత (ఫైర్ సేఫ్టీ) ఏర్పాట్లు, ల్యాబ్ రికార్డులను అధికారులు జల్లెడ పట్టారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ... భ్రూణ హత్యలు సమాజానికి శాపమని, ఆడపిల్లలను కాపాడుకోవడం మనందరి ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతీ స్కానింగ్ సెంటర్ తప్పనిసరిగా ప్రెగ్నెంట్ రికార్డుల 'ఎఫ్‌ఫారమ్' లను పక్కాగా నిర్వహించి, నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని తేల్చి చెప్పారు. రికార్డులలో తేడాలొస్తే సీజ్ చేయడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు.సిజేరియన్లు ఆపండి.. సహజ ప్రసవాలు పెంచండి! జిల్లాలో అవసరం ఉన్నా లేకపోయినా కమర్షియల్ కోణంలో కోతలు కోస్తున్నారని, ఆపరేషన్ల ధోరణికి స్వస్తి పలకాలని గైనకాలజిస్టులకు క్లాస్ తీసుకున్నారు. అనవసర సిజేరియన్‌లు తగ్గించి, గర్భవతుల్లో అవగాహన పెంచి సహజ (నార్మల్) ప్రసవాలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మెరుపు దాడుల్లో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసూన రాణి, జిల్లా సమన్వయ అధికారి తిరుమల్ రెడ్డి, నరసయ్య తదితర ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# విఠలేశ్వరుని ఆలయంలో ఏకాదశి వేడుకలు



**ఉదయం నుండే ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

**పెద్ద శంకరంపేట**

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో ఆషాడ తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని విఠలేశ్వర దేవాలయం.. మాణిక్ ప్రభు దేవాలయం. వేణుగోపాలస్వామి ఆలయం. తదితర ఆలయాలలో భక్తులు శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విఠలేశ్వర మందిరంలో ఉదయం నుండి రుక్మిణి విఠలేశ్వర స్వామి వారికి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో భక్తులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు భక్తులు అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా దేవాలయాల్లో భక్తులు ఆషాఢ తొలి ఏకాదశి పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారులు రాయల కృష్ణ శర్మ. అభిలాష్ శర్మ. సంగప్ప పంతులు తదితరులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు..

# TSUTF డిమాండ్: గౌరవ వేతనం చెల్లించాలి



**బొంరాస్పేట్ , జూలై 25;(వుదయం)**

సెన్సెస్ విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు గౌరవ వేతనం చెల్లించి, విధులు నిర్వహించిన కాలానికి అటెండెన్స్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని కోరుతూ మండల తహశీల్దార్ పద్మావతికి టీఎస్ యూ టీ ఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు శనివారంవినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సెన్సస్ విధులను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇప్పటివరకు గౌరవ వేతనం చెల్లించబడలేదని తెలిపాడు.అలాగే వారు విధులు నిర్వహించిన కాలానికి సంబంధించిన అటెండెన్స్ సర్టిఫికెట్లు కూడా జారీ చేయబడలేదని ఆయన అన్నాడు.అందుకు గాను సెన్సస్ విధులు నిర్వహించిన వారందరికీ ప్రభుత్వం నిర్ణయించిన గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లించడంతో పాటు, విధులు నిర్వహించిన మొత్తం కాలానికి సంబంధించిన అటెండెన్స్ సర్టిఫికెట్లను తక్షణమే మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఉపాధ్యాయులు, ఉద్యోగులు ప్రభుత్వ విధులను నిబద్ధతతో నిర్వహించినందున, వారి న్యాయమైన హక్కులను పరిరక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని మండల తహశీల్దార్ కు సందర్భంగా వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి శివరాజ్ మండల ఉపాధ్యక్షులు రమేష్ మండల కోశాధికారి సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో శాంతిభద్రతలు నేర నియంత్రణ పోలీసింగ్ విధానాలపై సమగ్ర సమీక్ష...

**ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పారదర్శక సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని అధికారులకు దిశా నిర్దేశం..**
**జగిత్యాల పోలీసుల పని తీరుకు డీఐజీ ప్రశంసలు...**
**జగిత్యాల జిల్లా పర్యటనలో బాసర జోన్ డీఐజీ ఆర్ భాస్కరన్**

జగిత్యాల జులై 25 (వుదయం ప్రతినిధి) బాసర జోన్ డీఐజీ ఆర్ భాస్కరన్ శనివారం జగిత్యాల జిల్లాలో పర్యటించారు ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం (డీపీఓ) తో పాటు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి జిల్లా పోలీసింగ్ వ్యవస్థ శాంతిభద్రతల పరిస్థితులు నేర నియంత్రణ చర్యలు ప్రజా భద్రత దర్యాప్తు ప్రమాణాలు సాంకేతిక పరిజ్ఞాన వినియోగం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు ముందుగా జిల్లా పోలీస్ గెస్ట్ హౌస్ కి చేరుకున్న డీఐజీకి జిల్లా సుపరేండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు అనంతరం గౌరవ వందనం స్వీకరించిన డీఐజీ జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ రికార్డులు ఎఫ్ఐఆర్‌లు కేసు డైరీలు సీసీటీఎన్ఎస్ నమోదు స్టేషన్ పరిశుభ్రత ప్రజలకు అందిస్తున్న సేవల తీరును పరిశీలించారు పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ప్రతి ఫిర్యాదును చట్టపరంగా నమోదు చేసి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు దర్యాప్తు నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని శాస్త్రీయ ఆధారాలతో కేసులను విచారించి కోర్టుల్లో శిక్షల శాతం పెంచే విధంగా పని చేయాలని పేర్కొన్నారు పోలీస్ స్టేషన్ నిర్వహణలో క్రమశిక్షణ పారదర్శకత జవాబుదారీతనం పాటించడం ద్వారా ప్రజల్లో పోలీసులపై మరింత విశ్వాసం పెరుగుతుందని తెలిపారు ఈసందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు అనంతరం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న డీఐజీ కార్యాలయ పరిసరాలను పరిశీలించి అక్కడ పని చేస్తున్న వివిధ విభాగాలను సందర్శించారు ముఖ్యంగా స్పెషల్ బ్రాంచ్ ఐటీ కోర్ డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (డీసీఆర్బి) కార్యాలయాలను పరిశీలించి నిర్వహిస్తున్న రికార్డులు డిజిటల్ డేటా నిర్వహణ సమాచార సేకరణ విధానం సాంకేతిక వినియోగం గురించి అడిగి తెలుసుకున్నారు స్పెషల్ బ్రాంచ్ ద్వారా జిల్లాలో శాంతిభద్రతలకు సంబంధించిన సమాచార సేకరణ ముందస్తు నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు సామాజిక మాధ్యమాల ద్వారా వ్యాపించే అసత్య ప్రచారాలు వదంతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వాటిపై వెంటనే స్పందించాలని ఆదేశించారు ఐటీ కోర్ విభాగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాల ఛేదనలో సాధిస్తున్న పురోగతిని తెలుసుకున్నారు సీసీటీవీ విశ్లేషణ డిజిటల్ ఆధారాల సేకరణ డేటా అనాలిసిస్ సైబర్ నేరాల దర్యాప్తులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు డీసీఆర్బీ కార్యాలయంలో నేర గణాంకాలు పెండింగ్ కేసులు వారెంట్‌లు నిందితుల వివరాలు నేర విశ్లేషణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు ప్రతి రికార్డు నవీకరించబడేలా చర్యలు తీసుకోవాలని డేటా ఖచ్చితత్వాన్ని కాపాడాలని అధికారులను ఆదేశించారు జిల్లా పోలీసు కార్యాలయం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ నిర్వహణ రికార్డుల మెయింటెనెన్స్ సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ అధికారులు సిబ్బందిని డీఐజీ ఆర్ భాస్కరన్ ప్రత్యేకంగా అభినందించారు డీఐజీ భాస్కరన్ తో పాటు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అదనపు ఎస్పీ చేతన్ నితిన్ సీఐలు ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు







# మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ అండ్ ఎంఏయుడి శ్రీదేవి

**ఇంజనీర్ ఇన్ చీఫ్ భాస్కర్ రెడ్డి లను కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

జగిత్యాల జులై 25 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ అండ్ ఎంఏయుడి శ్రీదేవి ఇంజనీర్ ఇన్ చీఫ్ భాస్కర్ రెడ్డి లను కలిసి జగిత్యాల పురపాలక సంఘం పరిపాలన అభివృద్ధి పనుల పై చర్చించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ అండ్ ఎంఏయుడి శ్రీదేవి ని వారి కార్యాలయంలో కలిసి జగిత్యాల మున్సిపల్ లో పరిపాలన విషయం పారిశుధ్య సిబ్బంది సంఖ్య తక్కువ ఉందని నూతన కార్మికుల నియామకం చేపట్టడానికి స్టాంప్స్ డ్యూటీ ఆదాయం లో 6 కోట్ల 13 లక్షలకు మున్సిపల్ పాలకవర్గం ఆమోదం తెలపగా వాటికి అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇవ్వాలని తెలపడం జరిగిందని ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించారని

ఎమ్మెల్యే తెలిపారు మున్సిపల్ ఈ ఎన్ సి భాస్కర్ రెడ్డి ని వారి కార్యాలయంలో కలిసి





అమృత్ స్కీమ్ లో భాగంగా నీళ్ళ ట్యాంక్, వాటర్ పైప్ లైన్ లు యుఐడిఎఫ్ లో టెండర్ లు వేసిన ఇంకా పనులు మొదలు కాలేదని కింది స్థాయి అధికారులకు
ఆదేశాలు జారీ చేసి తొందరగా అభివృద్ధి పనులు చేపట్టాలని తెలపగా వారు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు